నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం నవంబర్ 29, 2024

పోరాటాలకు బావుట ఓరుగల్లు

త్యాగాలతో అనేక విజయాలు..
పోరాటాల గడ్డ 'నర్సంపేట' అడ్డ..
నేటి నుంచి రెండ్రోజు పాటు
సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా సభలు
20వ మహాసభకు ముస్తాబైన నర్సంపేట
ఎర్ర జెండాలతో అలంకరణ..
భారీగా స్వాగత ఫెక్సీలు..
అంగడీ రోడ్డులో బహిరంగ సభ, సిటిజన్ క్లబ్‌లో ప్రతినిధుల మహాసభ

నవతెలంగాణ-నర్సంపేట

చారిత్రిక పోరాటాలకు ఓరుగల్లు చిరునామా..ఎర్ర జెండా నీడ అనేక మంది త్యాగాలు, వీరోచిత పోరాటాల విజయాలు వరంగల్‌కు సొంతం..భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో ఓరుగల్లుకు ప్రత్యేక స్థానం పాలక ప్రభుత్వాలపై, ప్రత్యేకించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతతత్వ ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టడంలో, కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్టు) (సీపీఐ(ఎం) నేతృత్వంలో చేపట్టిన ప్రజా పోరాటాలు ప్రజలను ఆలోచింపజేశాయి..చైతన్యం నింపాయి. అనేక కేంద్రాలలో భూపోరాటాలు, ఇండ్ల స్థలాలు, స్థానిక సమస్యలపై ప్రజలను ఏకం చేసి విజయాలను సాధించిపెట్టింది. రైతు, పేదల, కార్మికుల పక్షాన నిలిచి అన్ని సమస్యల పరిష్కారానికి ఎర్ర జెండానే ప్రత్యామ్నామని మరో మారు రుజువు చేసిన చరిత్ర మరిచిపోనిది. ఇలాంటి మహత్తరమైన పోరాటాలకు దారి చూపిన నర్సంపేటలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభలు నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. త్యాగధనులు స్మరించుకొని వారి చూపిన మార్గంలో



భవిష్యత్ పోరాటలకు సీపీఐ(ఎం) సిద్ధపడుతుంది.

పోరాటాలకు వరంగల్ ఆసాంతం..

అనేక చారిత్రిక ఘట్టాలకు నిలయంగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఎర్ర జెండాకు ప్రత్యేక స్థానం..సీపీఐ(ఎం) పేదల పక్షాన అనేక పోరాటాలు చేపట్టి విజయాలను సాధించిపెట్టింది.నాడు వీర తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో లక్షలాది ఎకరాలు పేదలకు భూములు పంచిపెట్టిన ఘణ చరిత్ర నుంచి నేటి ఇండ్ల స్థలాలను సాధించిపెట్టి అనేక మందికి నీడనివ్వడంలో కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీ సఫలీకృతం అయింది. పాలకుల నిర్బంధాలను ఎదురించి ప్రజలకు ఎర్ర జెండానే ప్రత్యామ్నామని రుజువు చేసిన సంఘటలు ఇంకా ప్రజలు మరిచిపోలేదు.. అండగా నిలిచిన సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు..వ్యవసాయ ఆధారిత వరంగల్ జిల్లాలో 13 రెవిన్యూ మండలాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 7,18,532 జనాభా ఉంది. 340 కిలో మీటర్‌ల విస్తీర్ణంతో ఉన్న వరంగల్ జిల్లా ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. 2022-2023 ప్రకారం జాతీయ స్థూల ఉత్పత్తిలో (జీడీపీ) 18,887.48 కోట్లు కాగా తలసరి ఆదాయం 2,22,640 (2,700), 61.26 శాతం అక్షరాస్యత కలిగి ఉంది. ఎస్సీ, ఎస్టీలు 17.89 శాతం మంది ఉన్నారు. 66 శాతం బీసీలు, మైనార్టీలు 3.29 శాతం ఉండగా ఇతర కులాలు, మతాలాకు చెందిన ప్రజలు ఉన్నారు. ఓరుగల్లు నగరంలో కాకతీయుల నాటి చారిత్రక కట్టడాలు, పాకాల సరస్సు ఉంది. 5లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలు, ఇతర పండ్లు, కూరగాయాలు, మిర్చి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. సంగెం, గీసుకొండ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయి. ఇక్కడ చెప్పుకోతగిన పరిశ్రమలు నెలకొల్పబడలేదు.భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వక నష్టపోయారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదు.

ఎర్ర జెండా పోరాటాల గడ్డ నర్సంపేట..

ఒక నాడు కమ్యూనిస్టుల అడ్డగా నర్సంపేట పేరొందింది.. నాటి నుంచి నేటి వరకు నర్సంపేట నియోజకవర్గంలో ఎర్ర జెండాను ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో కమ్యూ నిస్టు పార్టీ ప్రత్యేక స్థానం. ఫలితంగా 1962-1967 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (ఉమ్మడి కమ్యూ నిస్టు) ఎమ్మెల్యేగా అర్షనపెల్లి వెంకటేశ్వరావు, 1972-1978, 1978-1983 వరకు, 1983 నుంచి 1985 వరకు వరసగా మూడు దఫాలు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేగా మద్దికాయల ఓంకార్ గెలిచారు. రాష్ట్రంలోనే నర్సంపేట కమ్యూనిస్టులకు కంచుకోటగా నిలిచింది. ఆ తర్వాత రాష్ట్రంలో చోటుచేసుకొన్న రాజకీయ పరిణామాల క్రమంలోనూ సీపీఐ(ఎం) ప్రజల పక్షాన పోరాటాల చేపట్టి అండగా ఉంటూ వస్తుంది. అనేక రాజకీయ సంక్షోభాలు ఎదురైనా ప్రజల ఆదారణ చూరగొన్న మార్క్సిస్టు పార్టీకి 20వ జిల్లా మహాసభలు చారిత్రక మార్పుకు దారి చూపుతుందనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



వరంగల్ జిల్లా సీపీఐ(ఎం) 20వ జిల్లా మహాసభలకు నర్సంపేట పట్టణంలో సర్వం ముస్తాబు చేశారు. నేటి నుంచి రెండ్రోజుల పాటు నిర్వ హించనున్న మహాసభలు ప్రారంభానికి ముందెన్నడూ లేనివిధంగా పట్టణ నలువైపులా ఎర్ర జెండాలు, తోర్నాలతో అలంకరించారు.భారీగా స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాట్లు చేశారు. సీపీఐ(ఎం) జాతీయ నాయకుల చిత్ర పటాలు, అమరవీరుల చిత్ర పటాలతో కూడిన ఫ్లెక్సీలు ప్రత్యేకతను చాటాయి. వరంగల్ రోడ్డు కూడలి, పాకాల రోడ్డు కూడలి, అంబేద్కర్ సెంటర్, అంగడీ సెంటర్‌లో అలంకరించిన ఎర్ర జెండాల తోర్నాలు, ప్రధాన రహదారి వెంట ఎర్ర జెండాలు పట్టణానికి కొత్త శోభను తెచ్చిపెట్టింది. జిల్లా మహాసభలతో ఎరుపెక్కిన ఎర్ర జెండాలు నర్సంపేటకు పూర్వ వైభవం తీసుకొచ్చిందని పలువురు సర్వత్రా చర్చించుకోవడం కన్పించింది. మహాసభలకు సర్వ సిద్ధం చేసేలా ఏర్పాట్లను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్ పరిశీలించారు.

ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్‌శాఖ ఏఈ

హనుమకొండ హరిత హోటల్‌లో ఘటన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పంచాయతీరాజ్ శాఖ ఏఈ గురువారం ఏసీబీకి చిక్కారు..వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న కార్తీక్ రూ.5వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ కాంట్రాక్టు బిల్లుల కోసం గత కొంత కాలంగా ఏఈ కార్తీక్ చుట్టూ తిరుగుతున్నాడు. సకాలంలో బిల్లులు క్లియరెన్స్ చేయకుండా ఏఈ కార్తీక్ తిప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన సదరు మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా జడ్పీ కార్యాలయానికి సమీపంలోని హనుమకొండ హరిత హోటల్‌లో ఏఈ కార్తీక్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలోనూ ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ వైఎస్ఆర్ కూడలిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ఆవిష్కరించారు. సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు దాతలైన పుట్టపాక యాదగిరి, కారింగుల సురేష్, మేడగోని వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ నిర్వాహకులు తాళ్లపెల్లి చెన్నకేశవులు, గిరగాని శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, పలుసం పూర్ణ చందర్, సంఘం సొసైటీ అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్యను ఎమ్మెల్యే దొంతి అభినందించారు. విగ్రహావిష్కరణ అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, మండల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, హరి ప్రసాద్, శ్రీపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాదాటి శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, దొనికెన.సారంగం, సంఘం నాయకులు కక్కెర్ల ఐలయ్య,మాదాటి శ్రీనివాస్, గడ్డం ఆనందం తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొక్క నాటారు.



తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ చేయాలి

-జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో కుటుంబ సర్వే చేసిన దరఖాస్తులను ఆన్లైన్లో తప్పులు దొర్లకుండా ఎంట్రీ చేయాలని జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం కంప్యూటర్ ఆపరేటర్లు సర్వే చేసే డాటా ఎంట్రీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే దరఖాస్తులను ఎన్యుమరేటర్ ద్వారా స్వీకరించి పూర్తి చేసిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తప్పులు దొర్లకుండా పకడ్బందీగా ఎంట్రీ చేయాలని అన్నారు. మండల స్థాయి అధికారులు ఆన్‌లైన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు, రోజువారి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తికావడానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో ఈగల భారతి, మండల పంచాయతీ అధికారి అంబటి సునీల్ రాజ్, పంచాయతీ కార్యదర్శులు శ్యామల, సురేష్, హుస్సేన్, జనార్ధన్, సట్ల సుప్రజ, దోమల రజిత, ఆపరేటర్లు ఉన్నారు.



పర్వతగిరి : డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన డాటా ఎంట్రీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించి ఆపరేటర్ లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో డాటా ఎంట్రీని పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తహశీల్దార్ టి. వెంకట స్వామి, ఏపీఓ సుశీల్ కుమార్, ఏఎస్ఓ స్రవంత్, పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : ఇంటింటా చేపట్టిన సర్వే వివరాలను ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జెడ్పి సీఈఓ రామ్‌రెడ్డి సూచించారు. నెకొండలోని మండల పరిషత్, గ్రామపంచాయతీ, ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ నమోదు సెంటర్లను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆన్‌లైన్ సర్వేలో చేపట్టిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని డాట ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. జెడ్పి సీఈవో వెంట ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సూపర్డెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య, పంచాయతి కార్యదర్శి సదానందం ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురు వారం రైతులతో కలిసి ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో సన్న ధాన్యంకు 500రూపాయల బోనస్‌తో పాటు 36గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయని రైతులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైతులు చిన్నపెల్లి నిరంజన్,నకినాల వీరస్వామి, వెంకన్న, ప్రభాకర్,మల్లికార్జున్, ప్రభాకర్, తోపాటు పర్వతగిరి గ్రామానికి చెందిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

తహసీల్దార్ ఫణికుమార్

నవతెలంగాణ-చెన్నారావు పేట

విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలని తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ కస్తూరిబా బాలికల హాస్టల్లో 300మంది విద్యార్థులకు కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి అందే యాదగిరి-లావణ్య, మహమ్మద్ హఫీజ్,మహమ్మద్ నజియా బేగంల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు. విద్య తోటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, చదువే చెరగని ఆస్తులన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకష్ణ, ఏంఈవో బైరి సరళ, ఎస్సై రాకేష్‌రెడ్డి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమియా, పరికి మధుకర్, మహమ్మద్ హఫీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఓ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నర్మెట యాదగిరి పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావు పేట


మండలంలోని కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పెరుగు శ్రీనివాసులు రోటరీ క్లబ్ కేబిన్ డైరెక్టర్ మహమ్మద్ రఫీని కోరగానే పాఠశాల విద్యార్థులకు రెండు సైకిల్లు అందజేసినట్టు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు జయప్రకాష్, శ్రీదేవి, రమేష్, నాగమణి, అశోక్, జావెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కట్రియాల, చెన్నారం, నల్లబెల్లి, రాందాన్ తండా, ల్యాబర్తి, దమ్మన్నపేట, రామవరం, అంబేద్కర్ నగర్, గ్రామాలలోని లబ్ధిదారులకు సీఆర్ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజి రెడ్డిలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూరవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ఆర్ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు.



అలరించిన సాంస్కతిక ప్రదర్శనలు

తెలంగాణ సంస్కతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల నాగరాజు బందం ప్రదర్శించిన నత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కతి, గ్రామదేవతల బోనాలు, పోతు రాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు. తెలంగాణ భాషా సాంస్కతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. వరంగల్ జిల్లా సాంస్కతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

నోడల్ సుపర్‌వైజర్లకు కుష్టు వ్యాధిపై అవగాహన

డీఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-వరంగల్

నోడల్ సుపర్వైజార్లకు కుష్టు వ్యాధిపై అవగాహన అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. డీఎంహెచ్ఓ కార్యాలయం సమావేశ మందిరంలో లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణపై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో రెండు డిసెంబర్ నుండి 15 డిసెంబర్ వరకు ఉదయం 6గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య సిబ్బంది ద్వారా చేస్తారని తెలిపారు. .ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపించాలని, చెవి వెనక, ముంజేతులు, కాళ్ల ఉపరితల నరుములు, చెవివేలుపల నూనె రాసి నట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్రి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని, అన్ని రోగముల వలనే నయమవు తుందని చెప్పారు. కుష్టి వ్యాధితో బాధ పడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని, ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు. శిక్షణానంతరం సర్వేకు సంబంధించిన ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డిపిఎం ఓ లు వెంకన్న ,అనుపమ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రీయ ఆలోచనతో నూతన ఆవిష్కరణలు

జిల్లా స్థాయి చెక్ ముఖీ పోటీలలో ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ -నర్సంపేట

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం గీతాంజలి ప్రైమరీ స్కూల్ త్రివేణి కాలేజీ ప్రాంగణంలో సజనాత్మకంగా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి వరంగల్ జిల్లా జేవీవీ అధ్యక్షులు మోతే ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేవీవీ రాష్ట్ర నాయకులు నీట్ వరంగల్ మాజీ ప్రొఫెసర్ ఈ. లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దక్పథాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు జన విజ్ఞాన వేదిక కషి చేస్తుందని అన్నారు 36 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక చెకుమకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. ఇందులో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఇది ఒక పెద్ద శాస్త్రీయ పండగ అని అభివర్ణించారు. విద్యార్థిని విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి శాస్త్రీయ దక్పథాన్ని కలిగించడానికి వారిని భావి భారత శాస్త్రజ్ఞులుగా తయారు చేయడానికి సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు . విద్యార్థులు ఎందుకు, ఏమిటి, ఎలా అని ప్రతిదీ సూక్ష్మంగా పరిశీలిస్తూ అధ్యయనం చేస్తూ కొత్త కొత్త కొత్త ఆవిష్కరణలను చేసి భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలని సూచించారు. జిల్లాస్థాయి సంబరాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్న జిల్లా శాఖను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సారయ్య, జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ వీఎం జయుడు, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వీ. సుబ్బారావు, మన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి, మరొక గౌరవాధ్యక్షులు డాక్టర్ పీ.భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ సుధాకర్, కోశాధికారి పాక శ్రీనివాస్, నర్సంపేట జేవీవీ అధ్యక్షులు పీ కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, జీ.వెంకటాచలం, వెంకటేశ్వరరావు, బీ. తిరుపతి, గైడ్ టీచర్లు వివిధ మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు సుధాకర్, ఆలపించిన పాటలకు విద్యార్థినీ విద్యార్థుల నత్య ప్రదర్శనలు చెకుముకి సైన్స్ సంబరాలను ఆలోచింపజేశారు.



విభజన హామీల అమల కోసం కాంగ్రెస్ పోరాటం

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి మోక్షం
సాకారమవుతున్న కాజీపేట రైల్వే డివిజన్
ఇప్పటికే టెక్నికల్ సెంటర్, మామునూరు ఎయిర్ పోర్ట్‌లతో వరంగల్ ఖ్యాతి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని ఒక్కో హామీని పోరాడి సాధించుకుంటున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రికొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం విభజన హామీలో భాగమైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేసిందని మంత్రి సురేఖ తెలిపారు. దీంతో పాటు కాజీపేట రైల్వే స్టేషన్‌కు డివిజన్ హోదాను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించడం యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణమని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, విభజన చట్టం హామీలను అమలు చేయాలని కోరుతూ లేఖలు రాసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌ల ఏర్పాటు దిశగా పనులను వేగవంతం చేయడం శుభపరిణామమని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌లతో ఉమ్మడి వరంగల్ జిల్లా మాత్రమే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవడానికి జవసత్వాలు లభిస్తాయని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఇప్పటికే ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్టును సాకారం చేసుకోవడం అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఖిలా వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న టెక్నికల్ సెంటర్, ఎంజిఎం డి అడిక్షన్ సెంటర్ ఓరుగల్లు ఖ్యాతిని ఇనుమడింపజేశాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. 2041 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా వరంగల్ సమగ్రా భివృద్ధికి మంజూరు చేసిన రూ. 4,962.47 కోట్లతో అమలు చేస్తున్న ప్రణాళికలు ఓరుగల్లు నగర రూపురేఖల్ని మార్చుతాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరం ఆవిర్భవించే రోజు మరెంతో దూరంలో లేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.



దీక్షాదివాస్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

హన్మకొండ హంటర్ రోడ్డులో గల నాని గార్డెన్స్‌లో నవంబర్ 29న నిర్వహించే దీక్షా దివాస్ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం బీఆర్ఎస్ పార్టీ పర్వతగిరి పట్టణ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్య కర్తలు, నాయకులు, ప్రజా ప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

గ్రంథాలయాలు సమాజమార్పుకు నిలయాలు

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అజీజ్‌ఖాన్ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రంథాలయాలు విజ్ఞానబాండాగారాలు, సమాజమార్పుకు నిలయాలు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్‌గా నియమితులైన మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై తొలుత జ్ఞాన సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటేనే దేవాలయాలుగా భావిస్తామన్నారు. విద్యార్థులకు మేధాశక్తి పెంపొందించడంలో కృషి చేసిన రియాజ్‌ను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా సీఎంరేవంత్‌రెడ్డి నియమించడం అభినందనీయమన్నారు. హనుమకొండజిల్లా గ్రంథాలయానికి వన్నెతెచ్చేలా గతంలో పనిచేసి నేడు మరల రెండవసారి పదవి బా ధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి ప్రత్యేకఆశీస్సులు, అభినందనలు తెలిపారు. గ్రంథాలయాలు దేశపురూపురేఖలుమార్చాయని కొనియారు. అధిష్టానం ముందు అజీజ్‌ఖాన్ పేరును ప్రతిపాదించగా ముక్తకంఠంతో అందరూ అతనికి సహకరించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు అందరికీ ఉపయోగపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేధావంతులు, విద్యార్థులు గ్రంథాలయాల్లో పోటీపరీక్షలకు సిద్ధమయ్యే వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా ఏ పుస్తకం కావాలన్నా అందుబాటులా ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, సోదా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సమాచారం నమోదు చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదులో భాగంగా ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేసిన అన్ని వివరాలను సమగ్రంగా ఉన్నాయా ? లేదా అని సరి చూసుకున్న తర్వాతనే ఫైనల్ సబ్మిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్న విట్స్ కళాశాలలో సర్వే వివరాల నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో దామెర, శాయంపేట, ఆత్మకూరుమండలాలకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే వివరాలను ఎన్యుమరేటర్ల సహకారంతో డేటాఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను నమోదు చేస్తుండగా వాటి వివరాలను అధికారులను, ఎన్యుమరేటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్‌వైజర్లు ప్రతీరోజు ఆయా మండలాలకు సంబంధించిన సర్వే పత్రాలను డేటాఎంట్రీ సెంటర్‌కు తీసుకువచ్చి నమోదు చేసిన అనంతరం మండల పరిషత్ కార్యాలయాల్లో పకడ్బందీగా భద్రపరచాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ,ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్, ఎంపీడీవోలు శ్రీనివాస్‌రెడ్డి, ఫణి చంద్ర, ఎంపీవోలు, ఎంపీఎస్వోలు, ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ డీసీఎల్‌గా ఎఎస్.వినీత

నవతెలంగాణ-సుబేదారి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్‌గా ఏఎస్.వినీత బాధ్యత లు స్వీకరించారు. డిసిఎల్‌ను శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాంసుందర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు జి.వినోద్‌కుమార్, రాజకుమారి, రజిత, చాణిక్య, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో మాస్టర్‌జీ వికాస్ హైస్కూల్ విద్యార్థిని జోయఖుర్షీద్ కాంస్య పతకం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో మాస్టర్‌జీ వికాస్ హైస్కూల్ విద్యార్థిని జోయఖుర్షీద్‌కు జూనియర్ జావలిన్ త్రోలో కాంస్య పతకం సాధించి 3వ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా మాస్టర్‌జి విద్యా సంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు, జోయఖుర్షీద్, పిఈటీ సాయికుమార్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగివాణి, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఏఓ కక్కేర్లనాగరాజు, సాయికుమార్, అధ్యాపక నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలం జయగిరిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదా రులు తాళ్లపల్లిరాజు రూ.46వేలు, గడ్డం భగత్‌కు రూ.36వేలు,రేణి కుంట్ల జయకు రూ.21,500లు, కొంగంటి రాజుకు రూ.18వేలు, ఆలేటి గట్టు స్వామికి రూ.14,500లకు చెక్కులనుఅందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కూర్ మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, రేణి కుంట్ల పరమేశ్వరి, అశోక్,జనగాని సంతోష్, రేణి కుంట్ల ప్రవీణ్,బొజ్జ రాజకుమార్, ఆలేటి కుమారస్వామి,రమేష్, కొత్తకొండ వెంకటేష్,ఉల్లాల అశోక్, జయగిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు సత్వర చెల్లింపులు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఆన్లైన్ చేసి పేమెంట్ త్వరగా వచ్చేలా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి పేమెంట్ చెల్లింపుల అంశంపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు, ఆన్లైన్ చేయడం, రైతుల పేమెంట్ గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతులకు పేమెంట్ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, వ్యవసాయ, పౌర సరఫరాలశాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టి సీఎంకప్-2024ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.ఈ మేరకు కలెక్టరేట్‌లో గురువారం సాయంత్రం సీఎంకప్ నిర్వాహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ తొలుత గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్నిస్థాయిలలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. పోటీల నిర్వహణ తేదీలు వేదికల వివరాలను ముందస్తుగా వెల్లడిస్తూ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఎలాం టి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మైదానాలు సిద్ధం చేయడంతో పాటు క్రీడాకారులకు భోజనం, విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు.

అన్ని స్థాయిల్లో పక్షపాతం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపికచేసి రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా ముందంజలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు వేదికయ్యే హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబంధించి మరమత్తులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగాఉన్న రెజ్లింగ్‌హాల్ నిర్మాణంతోపాటు మిగతా క్రీడాసదుపాయాలను సమకూర్చాలన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 7,8 తేదీలలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుండి 12 వరకు, జిల్లాస్థాయిలో 16 నుండి 21వరకు ఎంపిక చేసిన క్రీడల్లో పోటీలు జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్వినితానాజీవాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జెడ్పీ సీఈవో, డీపీఓ, డిఈఓ, డిఎం హెచ్‌ఓ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్‌కరీం, పి.రమేష్ రెడ్డి, టి.శ్యాం,శ్రీనివాస్‌రెడ్డి,దస్రునాయక్, లిల్లిఫ్లోరెన్స్ క్రీడా శాఖకోచ్‌లు, పీడీలు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే







నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహాత్మా జ్యోతిబాపూలే 134వవర్ధంతి సందర్భంగా గురువారం న్యూశ్యాంపేటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జంపాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చుక్కయ్య మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అనేక రకాల దురాచారాలకు వ్యతిరేకంగా బ్రాహ్మణీయ ఆధిపత్యానికి అడ్డంగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, సమాజంలోని అంటరానితనం, కుల వివక్షత అస్పృశ్యులుగా ఉన్నటువంటి నిమ్నవర్గాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. స్త్రీల విద్యహక్కుకై అనేక ఉద్యమాలు నిర్వహించి తన భార్య అయిన సావిత్రిబాయికే విద్య నేర్పించి బాలికల పాఠశాలలు స్థాపించి స్త్రీలకు విద్య నేర్పించిన మహనీయుడన్నారు. వితంతు వివాహాలు చేయాలని, సమాజంలో పురుషులతో పాటు స్త్రీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అనేక విధాలుగా పోరాటాలు నిర్వహించారు.

జ్యోతిరావుపూలే కలలుగన్నటువంటి ఆర్థిక, సామాజి క, రాజకీయ అంతరాలు లేని సమసమాజ స్థాపన జరిగినప్పుడే ఆయనకు మనంఅర్పించే నిజమైన నివాళి అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని జ్యోతిరావుపూలే స్ఫూర్తిగా పోరాడి సాధించుకోవాలని అందుకు సీపీఐ(ఎం) అందరికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కారు ఉపేందర్, ఓరుగంటి సాంబయ్య, విమల, రమణయ్య, శ్రీనివాస్, వెంకన్న, మిడిదొడ్డి సరూప, కంచర్ల సరూప, చిగురు సరిత, సుజాత, లావుడియా సరిత,భారతి,సాంబలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

ఐనవోలు : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్‌కుమార్ పాల్గొని బడుగు బలహీన వర్గాల మహిళా అభివృద్ధి కోసం పాటుపడ్డ మహానుభావుడు జ్యోతిరావుపూలే అన్నాడు. గురువారం మండలంలోని వెంకటాపూర్‌లో మహాత్మజ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే తన చిన్నతనం నుండిసమాజంలో జరుగుతున్నటు వంటి కులవివక్ష, అంటరానితనం, స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు లేకపోవడం వంటి సాంఘిక దురాచారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అంటరానితనం, వివక్షతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నెల్లుట్ల వెంకటస్వామి, మండల దర్శనం, బొమ్మకంటి యాకయ్య, కుంకల నారాయణరెడ్డి, లెంకల నర్సయ్య, నీలంకుమార్, దీకొండ ఉప్పలయ్య, మాదాసి వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

హనుమకొండ చౌరస్తా : కాకతీయ యూనివర్సిటీ గురువారం ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో పూలే 134వ వర్ధంతిని మొదటి గేటు వద్ద నిర్వహించారు. అనంతరం కేయూ ఉపాధ్యక్షులు పరిమళ, సహాయ కార్యదర్శి బీరెడ్డిజశ్వంత్ మాట్లాడుతూ మహోన్నతమైన వ్యక్తి సామాజిక సమస్యలకు స్త్రీ, పురుష సమానత్వానికి అందరికీ విద్య కుల నిర్మూలనకు తన జీవితాంతం పాటుపడినటువంటి పూలే స్మరించుకున్నారు. అలాగే నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మతాల ఆధారంగా దేశాన్ని పాలించే ప్రయత్నం చేస్తూ రాజ్యాంగ యంత్రంగా ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ సభ్యులు రాజు, రవి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం హనుమకొండలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలరోజుల నుండి రాష్ట్రంలో గురుకులాలలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తోచనిపోతూ ఉంటే ఒక్క ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి, అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రంలో వరుస ఘటనలతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించడం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో సంక్షేమ వసతిగృహాలు గురుకులాలు సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నా వారి సమస్యలను పరిష్కరించేవారు లేరన్నారు. వారికి రక్షణ కరువైందన్నారు రాష్ట్రంలో విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేక సంవత్సరం గడిచిపోయిందన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి విద్యార్థుల మృతి పట్ల విచారణ జరిపించి మతికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి ప్రభుత్వంమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు కలెక్టర్లను విచారణకు పంపించాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి, జశ్వంత్, అరుణ్, అజయ్, మల్లేష్ మంద వికాస్, రాహుల్ సందీప్, రవి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగంచేసుకోవాలి

నవతెలంగాణ-నయీంనగర్

జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సే వాధికార సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీబీ.నిర్మలాగీతాంబ తెలియజేశారు. గురు వారం జిల్లాన్యాయసేవాసదన్ భవనంలో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ సంబంధిత చిట్‌ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో, న్యాయవాదులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గం అని తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ ,కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను , రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ సమావేశంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి



ఎం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్, పోలీసు అధికారులు, వివిధ చిట్‌ఫండ్ మేనేజర్లు, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంబంధ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దాం

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా బాలల పరిరక్షణ విభాగం, షేర్ ఎన్‌జిఓ, ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో బాల్యవివాహ రహిత భారత్ కాంపెయిన్‌లో భాగంగా బాల్ వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్స్ ను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులోనే బాల బాలికలకు వివాహం చేయడం వల్ల వారి భవిష్యతుకు ఆటంకం కలుగుతుందన్నారు. బాల్య వివాహ నిర్మూలనపై ప్రతీఒక్కరికి అవగాహన కల్పించాలని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని, జిల్లాలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాల్య వివాహలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 లేదా



100కి సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఎస్‌పి వెంకటరమణ, ఈఓ సింధూరాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కో- ఆర్డినేటర్ భాస్కర్, కౌన్సిలర్ రాజేష్ కుమార్, జ్ఞానేశ్వరి, జమున, చామంతి, జగన్ పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- డిఆర్‌డీఏ పీడీ మేను శ్రీను



నవతెలంగాణ-హసన్‌పర్తి

రైతులు తెచ్చిన దాన్యాన్ని వెంటనే కొనాలని డిఆర్డిఎ జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ డిఆర్ డిఓ మేను శ్రీను అన్నారు. గురువారం మండలంలోని మడిపల్లి, జయగిరి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్‌డిఓ మేను శ్రీను సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు ధర రూ.2320లు, ప్రభుత్వం రూ.500లు బోనస్ ఇస్తుందని తెలిపారు. ప్రతీధాన్యంగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలోపెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ డీపీఎం జన్ను ప్రకాష్, ఏపీఎం ప్రభాకర్, కావేరి, ప్రగతి, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు ముంజ అనిత, కందికొండ శిరీష, బుర్ర శ్రీదేవి, స్వరూప, వివో లీడర్లు రమాదేవి, ప్రవళిక, కళ్యాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని కేంద్ర పరిశీలన బృందసభ్యులు శ్రీధర్ యాదవ్, బసంత్‌నాథ్‌సైన్, రంజిత్ సింగ్, రమేష్ దేశ్వాల్, సీమ అగర్వాల్, అన్మిక గుప్తా, పంకజ్ కుమార్ జైనఅన్నారు. రాష్ట్రంలో జరుగుచున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంకు సంబంధించిన కార్యక్రమాల పరిశీలన కొరకు నాలుగవ రోజు గురువారం పర్యటనలో భాగంగా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలోని ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా వారికి అందిస్తున్న ప్రోత్సాహకాలు, జరుగుచున్న లబ్ధి ప్రతి మహిళ సంఘ సభ్యులకు చేరుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జెడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మిల్ ను పరిశీలించి సంతృప్తి చెందారు. స్కూల్ పిల్లలతో కలిసి ప్రొజెక్టర్ ద్వారా సైన్స్ పాఠాలు విన్నారు. అనంతరం కరుణాపురంలోని ప్రపంచములోనే రెండవ పెద్ద చర్చ్‌ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీ ఓ అఫ్జల్ , ఏ.పి.ఎం. అనిత , ఏపీవో సంపత్ , పెద్దపెండ్యాల పిహెచ్ సి వైద్య అధికారి గోపీనాథ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటాల కేశవరెడ్డికి ఎర్రబెల్లి పరామర్శ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ట్రై సిటీస్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి ఇటీవల ఏఐజీ హాస్పిటల్ హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించుకొని హన్మకొండ బాలసముద్రం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కేశవరెడ్డి, మాజీ మంత్రిలు ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి త్వరగా కేశరెడ్డి కోలుకొవాలని కోరారు.

దయాకర్‌రావుతోపాటు అపాక్‌టర్మెంట్ ఓనర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కృపాకర్‌రావు, గ్రీనస్క్వేర్ అపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శులు వాసికర్లసత్యనారాయణ, వరంగంటి కళ్యాణ్ రెడ్డి పారమర్శించిన వారిలో ఉన్నారు.

ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాకకు చెందిన నక్క ప్రశాంత్ ఇటీవల వరంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ సభకు హాజరై తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరకాల ఏఎంసి డైరెక్టర్ వైద్యుల వెంకట రాజిరెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి ఐరబోయిన రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ముస్కుల నరేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం సభ్యులు తుడుం మహేష్, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి ప్రశాంత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. రూ.10వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నాలిక వెంకటేశ్వర్లు, వలి హైదర్, దుబాసి షణ్ముర్తి, బగ్గి బిక్షపతి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పూల సదానందం, శశికిరణ్, రమేష్, మస్తాన్, రవి, కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ సమాజ నిర్మాణం జరగాలి

- కేయూ వీసీ కే.ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉత్తమ సమాజ నిర్మాణం జరగాలిఅని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ ఉదయం సెనెట్ హాల్‌లో సోషియాలజీ విభాగ అధిపతి ఆచార్య టి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు గ్లోబలిసాషన్, డెవలప్మెంట్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ మాపింగ్ ట్రాజెక్టోరీస్ ఆఫ్ సోషల్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ప్రాసెస్సెస్ ఇన్ కాంటెంపోరారీ ఇండియా' ప్రారంభ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్నా ప్రపంచ పరిస్థితులల్లో ప్రతిది భౌతికంగా చూడటం సరికాదు అన్నారు, ప్రపంచికరణ నైపధ్యం భారత వద్ద జనాభాపై ప్రభావం రేపటి మన సమస్య అన్నారు. ప్రత్యేక అతిధిగా హాజరైన ఎమ్మెలే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 'నైతిక విలువలు, మానవ విలువలు ప్రపంచికరణతో మాయమైనమన్నారు. రానున్న రోజులల్లో విశ్వవిద్యాలయ అధికారులతో ముఖ్యమంత్రి రివ్యూ మీటింగ్ కుడా నిర్వహిస్తారని, విజన్‌తో ముందుకు వెళ్ళాలని, రెండు మూడు సంవత్సరాలల్లో గొప్ప మార్పు లు విశ్వవిద్యాలయంలో రాబోతున్నాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే.శ్రీనివాసులు మాట్లాడుతూ 'సామజిక శాస్త్రవేత్తలు సామజిక డాక్టర్‌లన్నారు. రాజ్యం కేంద్రంగా కాకుండా మార్కెట్ కేంద్రంగా వ్యవస్థ ప్రపంచీకరణతో మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.రాములు, ఆచార్య కే.వెంకటనారాయణ, ఆచార్యులు ఆచార్య, డి.వెంకటేశ్వర్లు, ఆచార్య హనుమంతరావు, ఆచార్య సి.గణేష్, సత్యనారాయణ, డీన్, ఆచార్య టి.మనోహర్, క్యాంపస్‌కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్, యూనివర్సిటీ యుజిసి యూనిట్ సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కే.అయిలయ్య, డాక్టర్ ఎం.స్వర్ణలత పరిశోధకులు పాల్గొన్నారు.

పశు గర్భకోశ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ



పశువులకు సంక్రమించే గర్భకోశ వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఓడి ఎల్‌డిఏ వైద్యులు రఘుబాబు తెలిపారు. ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. రఘుబాబుతోపాటు ఏటూరునాగారం ఏడీ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యులు పవన్ కుమార్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరసింహ, హరీష్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం 125 గేదెలకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు స్థానిక గోపాల మిత్ర వలస శ్రీనివాస్ తోపాటు ఆయా గ్రామాలకు చెందిన గోపాలమిత్రాలు శతకోటి వినోద్ కుమార్, భూక్య వెంకన్న, వాసంపల్లి నరేందర్, సాంబయ్య తో పాటు గ్రామ రైతులు పెద్దలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యారోగ్య అధికారుల కరదీపిక విడుదల

నవతెలంగాణ - ములుగు



ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య ఆరోగ్య అధికారుల కరదీపికను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర్ గురువారం విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కరదీపిక లోని అంశాలను ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా తెలిపి వారి ఆరోగ్య ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు , ఇన్చార్జి డెమో సంపత్ పాల్గొన్నారు.

గాడి తప్పిన 'సంక్షేమం'!



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆర్థిక భారంతో ఇంట్లో పిల్లల్ని చదివించుకోలేక పేద కుటుంబాలు తమ పిల్లల్ని సంక్షేమ వసతిగృహాల్లో చేర్పించి పాఠశాలలకు పంపిస్తున్నారు. బిడ్డలు దూరంగా ఉన్న ప్రభుత్వం కల్పించే మంచి వసతితోపాటు నాణ్యమైన భోజనం తిని ప్రయోజకులు అవుతారని తల్లిదండ్రులు భావిస్తున్నారు. కానీ, ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన మెస్‌చార్జీలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు ఇస్తున్నా అరకొర సౌకర్యాల మధ్యే విద్యార్థులు బస చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇందుకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్లలోని (సోషల్ వెల్ఫేర్) గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహమే నిదర్శనం.

వసతి గృహంలో ఒక వార్డెన్, తెలుగు, సైన్స్, పిటి, కంప్యూటర్ ఉపాధ్యాయులతోపాటు ఒక ఏఎన్ఎం ఉన్నారు. గురువారం నవతెలంగాణ సందర్శించగా వారిలో పిటి, కుక్ నిర్వాహకుడు తప్పా మిగతావారు గైర్హాజరయ్యారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న 5గురు విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం వరండాలో ఎదురుచూస్తున్న పరిస్థితి దాపురించింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక, ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ భవిష్యత్‌లో వసతి గృహం మూత పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇందుకు సౌకర్యాల లేమి కండ్లకు కొట్టినట్టు కనబడుతోంది. విద్యార్థులకు చన్నీటి స్నానాలు తప్పడం లేదు. సోలార్ హీటర్లు ఏర్పాటు చేసినా

వసతి గృహాల్లో మౌలిక వసతులు కరువు
పట్టించుకోని అధికారులు,పాలకులు
సమయ పాలన పాటించని వార్డెన్, సిబ్బంది
తగ్గుతున్న విద్యార్థుల శాతం



అవి పనిచేయకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో తరగతి గదులకు హాజరుకావాలనే ఉద్దేశ్యంతో తప్పనిసరి పరిస్థితిలో చలిస్నానాలు చేస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. వసతిగృహంలో ఉన్న ఆర్వో ప్లాంట్ ఐదేళ్ల క్రితం



చెడిపోవడం, ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో తాగునీటికి నానా ఇబ్బందులు పడుతున్నారు. పడక గదుల్లో అపరిశుభ్రత, గృహం గోడలు దెబ్బతిని రాత్రి సమయాల్లో విషకీటకాల ప్రమాదం పొంచి ఉంది. అలాగే వసతి గృహంలో మొత్తం 100మంది విద్యార్థులు ఉండాలి. కానీ 40 మంది అదికూడా అధికారుల రికార్డులు మాత్రమే. కానీ,18 మంది మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందడం లేదనే ఆరోపణలున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే 3 నుంచి 7వ తరగతి వరకు వసతి గ హంలోనే విద్య బోధన నిర్వహించ

వసతి గృహాన్ని గాలికొదిలేశారు

తాడిచెర్లలో ఉన్న గిరిజన ఆశ్రమ వసతి గ హాన్ని ఉన్నతాధికారులు గాలికొదిలేశారు. డీడీలు,డివిజన్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులచే బాత్రూమ్ లు కడిగిస్తు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు.సంక్షేమ శాఖకు చైర్మన్ అయిన కలెక్టర్,స్థానిక అధికారులు,పాలకులు సందర్శించడంతోపాటు, సంక్షేమ అధికారుల్లో నిర్లక్ష్యం పెరిగింది.

-డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్

వసతులు కల్పించాలి : ఎం మహేష్,10వ తరగతి విద్యార్థి

వసతి గహంలో ఆర్వో ప్లాంట్, గ్లిజర్లు చెడిపోయి ఇబ్బందులు పడుతున్నాం. మరమ్మతులు చేయించాలి. ఆట వస్తువులు ఇవ్వాలి.ఆవరణలో ఫ్లోరింగ్ చేయించాలి. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి.శుభ్రం చేయించాలి.

దానికి గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటు చేశారు. ఇందుకు విద్యార్థులకు బోధించడానికి ఐదుగురు విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో ఒక తెలుగు పండిట్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, మిగతా ముగ్గురు కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఉన్నారు. వారి విద్య బోధన నామమాత్రమేనని తెలిసింది. 8,9,10 తరగతి విద్యార్థులు ప్రక్కనున్న ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకార్యాలయం,ఆరోగ్య కేంద్రం మధ్యలోనే వసతి గృహం ఉంది. అయినా ఏనాడు అధికారులు,పాలకులు పర్యవేక్షణ చేయకపోవడంపై అనుమానాలొస్తున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు కూడా పట్టనట్టు ఉండడం గమనార్హం. ఐటిడిఏ అధికారులను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.



కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచర్ల, పెద్దతుండ్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత గల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు వెంటనే రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. 17శాతం తేమ ఉంటే జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదేశించారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడివిడిగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డేటా సిబ్బందిని రోజుకు ఎన్ని ఫారాలు ఆన్లైన్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వే సమాచారం బయటికి వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి గ్రంథాలయ భవనం, సహకార సంఘ భవనాలను పరిశీలించి, పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి వాల్యానాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యాం సుందర్, పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప. మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, సీఈఓ సంతోష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

● అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. మహాముత్తారం మండలంలోని కోనంపేట, మీనాజీపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం, రవాణా వివరాలు, నిల్వ ఉన్న ధాన్యం, తూకం ప్రక్రియ తదితర అంశాలపై ఆరా తీశారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సమ యానికి ధాన్యం కొనుగోళు పూర్తి చేయాలని ఆదే శించారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లుకు వెనువెంటనే పంపించాలని, రవాణాలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పీఏసీఎస్ సీఈఓ, సెంటర్ ఇన్‌చార్జీలు ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను జాయిం ట్ కలెక్టర్ అశోక్‌కుమార్, టేకుమట్ల మండల తాహసీల్దార్ గురువారం పరిశీలించారు. రైతులకు కాంటాలు, ట్రక్కు షీట్ ఇవ్వడం, కాంటా అయిన ధాన్యం డబ్బులు వారం రోజుల్లో ఇప్పించాలని, తదితర అంశాలపై ఐకేపీ ఇన్‌చార్జిలకు సూచించారు. వ్యవసాయ రైతులు కష్ట కాలంలో వరి పండించిన ప్రతి రైతు ధాన్యం నాణ్యత చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల ని అన్నారు. అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి, సొత్తును రాబట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

శాస్త్రీయ వైఖరులు పెంపొందించేందుకే..

● జేవీవీ రాష్ట్ర కార్యదర్శి చెంచయ్య

నవతెలంగాణ-ములుగు

విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను పెంపొందించేలా జనవిజ్ఞాన వేదిక ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని జేవీవీ రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఆధ్వర్యంలో గురువారం చెకుముకి సైన్స్ సంబురాలు ఘనంగా జరిగాయి. జిల్లా గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్‌రెడ్డితో కలిసి ఆయన హాజరై కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ వైఖరులను పెంపొందించేలా జేవీవీ ఇలాంటి కార్య



క్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. అనంతరం డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవీవీ ములుగు జిల్లా అధ్యక్షులు కోయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వినర్ పల్లె నాగరాజు, కో కన్వినర్ పోడేం సమ్మయ్య పత్రి కిరణ్, కోశాధికారి నాగేందర్, సాంస్కృతికశాఖ కన్వీనర్ రేలా విజయ్, మహిళా సమతా విభాగం కన్వీనర్ యమున, రజిత కన్నాయిగూడెం, ఎంఈఓ శ్రీనివాస్లు, ఏటూరునాగారం హెచ్ఎం వాసం సాంబశివరావు ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యుడు రవి, డివైఎఫ్ఐ జిల్లా బాధ్యుడు ప్రవీణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతోనే సమాజ అభివృద్ధి

● జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

శాస్త్రీయ విజ్ఞానంతో సమాజ అభివృద్ధి జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిసోరి హైస్కూల్‌లో నిర్వహించరు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడారు. జీవితంలో ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని కలిగి ఉండాలన్నారు. సైన్స్ ని మానవ అభివృద్ధి కోసం వినియోగించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని షీ టీమ్స్, 100 సర్వీస్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు మాట్లాడుతూ... చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాలస్థాయిలో 11వేలమంది, మండలస్థాయిలో 90పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని, విజేతలైన విద్యార్థులు జిల్లాస్థాయిలో 27టీమ్‌లుగా పాల్గొన్నాయని తెలిపారు. మూఢనమ్మకాల అపోహలు తొలగించి శాస్త్రీయ దృక్పథాలను తీసుకురావడమే జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల లక్ష్యమని తెలిపారు. మొదట విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్



నిర్వహించి ప్రతి విభాగంలో ఎంపికైన రెండు టీంలకు క్విజ్ నిర్వహించి విజేతలను ప్రకటించారు. చెకుముకి జిల్లా స్థాయి కన్వీనర్ బొట్ల సాంబయ్య, జన విజ్ఞాన వేదిక ఆర్థిక కార్యదర్శి బొట్ల కుమార్, మాంటిసోరి పాఠశాల యజమాన్యం శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీప్రసన్న, చెకుముకి మండల కన్వీనర్లు సూధం సాంబమూర్తి, పోలు నాగరాజు, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతన మండలంగా మల్లంపల్లి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో మరో నూతన మండలంగా మల్లంపల్లిని ప్రకటించి గురువారం జీఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు. జనాభా ప్రాతిపాధికనా డెవలప్మెంట్ కోసం ఆ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మండలం అయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపిన మన ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే

● కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహాత్మ జ్యోతిరావు పూలే భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూర్ శ్రీధర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణం లోని శ్రామిక భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సామాజిక విప్లవానికి పునాదులు వేసిన మహా నేత అని ఆయన సేవలను కొనియాడారు. దేశంలో మొదటగా బాలికల ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడని అన్నారు. నాయకులు శ్రావణ్, శారద, కోమల, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి జిల్లా



కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సేవలను గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టులు, సంతోష్, రవి,రవీందర్, శేఖర్, రాజు, మహేందర్, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే వర్ధంతి

టేకుమట్ల : టేకుమట్ల మండల కేంద్రంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి ని



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా నాయకులు కత్తి సంపత్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు సంగీ రవి, పెరుమాండ్ల మొగిలి, మండల నాయకులు కోయల చిరంజీవి, రాజేందర్, నరేష్, చందు, మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

● తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా

నవతెలంగాణ - ములుగు

ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా డిమాండ్ చేశారు. ములుగు మండల కాసిం దేవి పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వారు పరిశీలించి మాట్లాడారు. రైతులు వరి కోతలు కోసి కల్లాలలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా నేటి వరకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. ఈ సంవత్సరం సన్నధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయిందని ఎకరాకు 7క్వింటాళ్ల నుండి 14క్వింటాళ్లు మాత్రమే మాత్రమే దిగుబడి వచ్చిందని అన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొనకుండా కొర్రీలు పెడుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. ఒక క్వింటా ధాన్యంకు 6 కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు పేరుతో ఇస్తేనే కొంటామని మిల్లు యజమానులు చెబుతున్నారని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ధాన్యంన మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, పురుషోత్తం మొగిలి, మోరే సంపత్, రైతులు ,మహారాజు రవి, ఎన్నిండ్ల శ్రీకాంత్, దురిసిన పెల్లి పురుషోత్తం రావు, లింగంపల్లి సుధాకర్‌రావు, మరి అయిలమల్లు, కనకం రంజిత్, మొండయ్య, జంజర్ల సమ్మయ్య, మర్రి రమేష్, సంపత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రంలో 'విజయోత్సవాల' ర్యాలీ

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



నేడు జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రద ర్శనలు నిర్వహిస్తున్నామని, అందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రం లోని డిఎల్ ఆర్ గార్డెన్‌ను సందర్శించి కలెక్టర్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సం వత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వ హిస్తుందన్నారు. 'ప్రజా ప్రభుత్వం పిలిచింది' పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో వివిధ కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి దనసరి సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ దేవ్ రాజ్, డీపీఆర్ఓ రఫీక్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా ఉపాధి కల్పన అధికారి తుల రవి

నవతెలంగాణ- ములుగు



అపోలో ఫార్మసీ లోని ఉపాధి అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చే సుకోవాలని, అపోలో ఫార్మసీ నిర్వహించిన జాబ్ మేళాలో 28మంది ఎంపికయ్యా రని జిల్లా ఉపాధి కల్పన అధికారి తుల రవి తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు అపోలో ఫార్మసి హైదరాబాద్ సౌజన్యంతో సంక్షేమ భవన్‌లో గురు వారం జాబ్ మేళా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 28మంది నిరుద్యోగ యువత హాజరు కాగా అర్హత గల నలుగురికి అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించారు. అపోలో ఫార్మసీ హెచ్ఆర్ రఘుపతి మాట్లాడుతూ.. అర్హత ఉన్న వారు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయ అధికారిని సంప్రదిస్తే ఉద్యోగ అవకా శాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సమావేశంలో హనంకొండ జిల్లా ఉపాధి అధికారి ఏం. మల్లయ్య రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రవీందర్ హాజరై యువతకు వివిధ అంశాలపై సూచనలిచ్చారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి : సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్య దర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పార్టీ కార్యాల యంలో పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. ని త్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. సామాన్య ప్రజలు బతకడమే భా రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, పేదరికం పెరుగు తుం దని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు, విద్యార్థులు, యువజనలు, మహిళలు, నిరుద్యోగుల సమస్యల పరి ష్కారం కోసం ఉద్యమించాలన్నారు. డిసెంబర్ 6, 7 తేదీలలో ఏటూనాగారం మండల కేంద్రంలో మహా సభలు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతు న్నారని అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటార ని తెలిపారు. డిసెంబర్ 6న భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ మహా సభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ స మావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అం జాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం, వంక నాగేష్, కొటె కృష్ణారావు, జి ఐలయ్య, సామ చంద్రారెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జనగామ
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రజా పాలన సంబరాలు చేసుకోవడమే కాదు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సమావేశానికి గ్రామకమిటీ సభ్యులు వేల్పుల రవి అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సమరశీల భూ పోరాటాలు నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని తెలిపారు. జిల్లాలో మద్యం ఏరులై పారుతున్నానిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తుల్లో ఉన్న జిల్లాఎక్సైజ్ శాఖ అధికారులను మేల్కొలిపి బెల్టుషాపులను అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. పది రోజులలో బెల్టు షాపులను అరికట్టకుంటే జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబరు 27,28 తేదీలలో స్టేషన్ ఘన పూర్ నియోజవర్గ కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు , మండల, గ్రామ కమిటీ నాయకులు వడ్లకొండ సుధాకర్, ముక్కెర రాజు, వడ్లకొండ రాజు , వేల్పుల పెద్ద రాములు, నక్క యాకయ్య, చిలువేరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో పలువురి చేరిక



నవతెలంగాణ-బచ్చన్నపేట

నిరంతరం ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) చేపడుతున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై మండలం లింగంపల్లి, పుల్లగుండలో 20 కుటుంబాలు పార్టీలో చేరినట్లు పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ తెలిపారు. పుల్లగుడలో సీపీఐ(ఎం) నూతన కార్యదర్శి మేడమైన సిద్ధిమల్లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు ఉద్యమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)పార్టీలో చేరిన పుల్లగూడా గ్రామానికి సంబంధించిన వారికి బెల్లంకొండ వెంకటేష్, లింగంపల్లి మాజీఎంపిటిసి బాలనారాయణలు మేడపైన సిద్ధిమల్లు, నీడ బోయిన శ్రీను, మేడ బోయిన యాదగిరి, మేడబోయిన పోశయ్య, బిక్షపతి, మేడబోయిన సిద్ధిరాములు, కుక్కల నరేష్, చింతకింది యాదగిరిలకు కండువాలు కప్పి సీపీఐ(ఎం) పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు రాములు, శాఖ కార్యదర్శి బడంగల్, బలరాములు జంగా పోశయ్య, ముచ్చనపల్లి కుమార్ తాడూరి వెంకటమ్మ పొన్నాల రాజమ్మ బండి పాపమ్మ మాచర్ల జయమ్మ కుమ్మరి గుండమ్మ, దానమైన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే సీఎం ధ్యేయం

- ఏఎంసీ చైర్‌పర్సన్ మంజులభాస్కర్‌నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

రైతును రాజును చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఐలమ్మ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంజులభాస్కర్‌నాయక్ మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి హామీలను అమలు చే యడంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీచేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ప్రత్యేక చొరవతో మండలంలో 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తుందని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావడంతో ప్రజా పాలన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో ఈనెల 30న రైతు పండుగను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. రైతు పండుగను విజయవంతం చేసేందుకు రైతులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, డైరెక్టర్ దేవరాయ వెంకన్న, పసులాది యాకయ్య, మెతుకు రాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ జిల్లా కేంద్రంలో లింగాలఘనపురం మండలం సిరిపురం గ్రామ మాజీ ఎంపీటీసీ బర్ల మాధవి - కుమార్ నూతన గహ ప్రవేశం కార్యక్రమంలో గురువారం మాజీ మంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి తో పాటుగా స్థానిక మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివ కుమార్,జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి, ,జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసిలు భిక్షపతి, మల్లేశం ,మధు ,మాజీ సర్పంచ్ గణపతి, నాయకులు ఆంజనేయులు, రమేష్, రాజేశ్వర్, అశోక్, నాగరాజు, చొక్కా రెడ్డి, రాజశేఖర్, మండలానికి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

కొబ్బరికాయలు విక్రయాలకు బహిరంగ వేలం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని జీడికల్‌లో ప్రముఖ పుణ్యక్షేత్రం రెండోభద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో కొబ్బరి కాయలు అమ్ముకొనుటకు డిసెంబర్ 4న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో వంశీ గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం ఆవరణలో కొబ్బరికాయలను అమ్ముకొనుటకు 2025 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు హక్కు పొందుట కొరకు బహిరంగ వేలం ఉంటుందని పాటదారుడు రూ.50వేలు ధరావత్ చెల్లించి పాటల పాల్గొనాలని గతంలో రూ.2.02 లక్షల నుండి పాట మొదలవుతుందని డిసెంబర్ 4న ఆలయం ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కు వ పాట డిపాజిట్ సొమ్ము పోను పాటలు సగం సొమ్ము చెల్లించాలని తెలిపారు.

ఎంకే జిల్లా సంయుక్త కార్యదర్శిగా కడారి యాకేష్

నవతెలంగాణ-కొడకండ్ల

మున్నూరు కాపు జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన కడారి యాకేష్ పటేల్ నియమిస్తూ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఉత్తర్వులు జారీ చేయగా వారి ఆదేశాల మేరకు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు పటేల్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.

దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు జనగామలో తలపెట్టిన దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మల్లంపల్లిలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో నవీన్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం కెసిఆర్ నిర్వహించిన మలిదశ ఉద్యమం నవంబర్ 29 తెలంగాణ చరిత్రలోనే చారిత్రాత్మకమైన రోజని అన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోశాల వెంకన్న, యాకయ్య, గర్వందుల మధు, దిండిగాల వెంకన్న తో పటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో కార్తీక వనభోజనాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ డిపోలో గురువారం వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజికల్ చైర్ గేమ్, పాటలు పోటీలు,డ్యాన్స్ ఇతరసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ డి. విజయ భాను, రీజినల్ మేనేజర్, వరంగల్ గారు మరియు శ్రీ కె. భానుకిరణ్, డిప్యూటీ రీజినల్‌మేనేజర్, వరంగల్ విచ్చేసి అక్టోబర్ 2024 నెలలో విధులలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగు లను సన్మానించి అభినందించారు. జనగామ డిపో నుంచి పంచారామాలకి, శబరిమలకి బస్సులు బుక్ చేయటానికి కషి చేసిన స్వాతి, డిపో మేనేజర్ ను, ఉద్యోగులను ప్రశంసించారు.

ఆటలు, పాటలు, డాన్స్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. సూపర్వైసర్లు, ఉద్యోగులు వారి భార్యలు/భర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ప్రతీ విషయం వెనుక సైన్స్ ఉందని, ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏకశిల బిఈడి కళాశాలలో నిర్వహించిన చెకుముఖి జిల్లా స్థాయి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడేదాన్నే సైన్స్‌అంటరన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముఖిపోటీలు ఎంతో దోహద పడతాయని అన్నారు. విద్యార్థులు తరగతి గదిలో వినేపాఠాలను బయట ప్రాక్టీకల్‌గా చేయడం అలవా టు చేస్తే ఎన్నో కొత్త విషయాలు ఆవిష్కరణ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లో సైన్స్, టెక్నాలజీ బాగా డెవలప్ అయ్యిందన్నారు. ఒకప్పుడు ప్రతీ పని మనమే చేసుకోవలిసి వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు మన మీద బర్డెన్ తగ్గి.. మన పనులను యంత్రాలతో చేసుకునే స్థాయి కి సైన్స్ అభివద్ధి అయ్యిందన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనేందుకు పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సాహించాలన్నారు. ప్రతీ పోటీలో ఏదో ఒక కొత్త పరిజ్ఞానం విద్యార్థులకు వస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుండే ఉన్నతచదువుల కోసం విద్య సంస్థ లను ఎన్నుకునే అవగాహన కలిగి ఉండాలన్నారు. నేర్చుకున్న ప్రతీ సబ్జెక్ట్ మీద ఫోకస్ పెట్టాలని, తరగతి గదిలో విన్నపాఠాలు భవిష్యత్ కోసం ఉపయోగ పడేలా తమ కేరిర్ ని మలుచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ఏ విధంగా భోధన చేస్తే విద్యార్థులకు సులభంగా అర్థంఅవుతుందో అదేపద్ధతిలో పాఠాలను చెప్పాలన్నారు. మూఢ నమ్మకాలను ప్రారదోలి సైన్స్ మీద అవగాహన కలిగించేలా కార్యక్రమాలను చేపట్టే జనవిజ్ఞాన వేదిక టీంను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. 12 మండలాల నుండి వివిధ కేటగిరి లో జిల్లా స్థాయి కి వచ్చిన 37 టీం విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ రాష్ట్ర స్థాయి లో జిల్లా కి ప్రథమ బహుమతి వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రచురించిన జీవ పరిణామం పుస్తకాన్ని కలెక్టర్, జన విజ్ఞాన వేదిక టీం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రమేష్, నిట్ ప్రొఫెసర్ కాశినాథ్, ఏకశిల బి ఈ డి కాలేజ్ ప్రిన్సిపాల్ మర్రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రవీందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు డీఆర్‌డిఏ ఉద్యోగులపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉన్నత ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ బుధవారం రాత్రి పొద్దుపోయాక ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టాను సారంగా నిధులను ఖర్చు చేసినందున వారిని సస్పెండ్ చేశారు. చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య రూ.2.35 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చుచేసి అక్రమాలకు పాల్పడ్డారనే విషయాన్ని 'నవతెలంగాణ' దినపత్రిక గత నెల చివరి వారంలో, ఈ నెల 3న ప్రత్యేక కథనాలు శోధించి ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ విషయమై చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య సభ్యులు కూడా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రాథమిక విచారణ చేసిన కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో అదనపు డిఆర్డిఓగా పనిచేస్తున్న బోనగిరి శ్రీనివాస్‌ను, డీపీఎంగా విధులు నిర్వహిస్తున్న దాసరి సమ్మక్కను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా జనగామ మండలం వెంకిర్యాలలో నాలుగు ఎకరాల భూమిని అధిక ధరలకు కొనుగోలు చేసినట్లు మహిళా సంఘాల సభ్యుల నుండి అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

పప్పు, బెల్లాల్లా చెక్కుల పంపిణీ

వెంకిర్యాల గ్రామంలో నాలుగు ఎకరాల భూమి కొనుగోలు విషయంలో అధికారులు ధృతరాష్ట్రుడిలా వ్యవహరించారని గ్రామీణ అభివృద్ధిశాఖలో, కలెక్టరేట్లో ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.భూమి క్రయవిక్రయాల్లో ఎలాంటి సంబంధం లేని 21మంది వ్యక్తులకు చాకలిఐలమ్మ జిల్లాసమాఖ్య నిధులనుండి చెక్కులను జారీ చేశారు. చెక్కులు పొందిన వ్యక్తులు చాలామందికి ఈ జిల్లాతో కానీ, ఈ వ్యవహారంతో కానీ సంబంధం ఉండకపోవచ్చేమో. కనీసం వారికి సమాచారమైన ఉన్నదో లేదో తెలియని అయోమయ పరిస్థితి ఉంది. జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖలోని ఉద్యోగులు, మధ్యవర్తులు చెక్కులను పప్పు బెల్లాల్లా పంచుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం అంతా బయటికి పొక్కగానే నిధుల రికవరీ కోసం కలెక్టర్ చర్యలు తీసుకున్నా అవి పూర్తిస్థాయిలో సఫలం కానట్లుగా సమాచారం. కేవలం రూ.30 లక్షలు మాత్రమే రికవరీ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇంకా ఈ తతంగంపై రెవెన్యూ శాఖకు సంబంధించిన ఉద్యోగుల పాత్ర పై ఉన్నతాధికారులు విచారణ జరపాల్సి ఉంది.

అలాగే ఆదాయ పన్ను శాఖ అధికారులు కూడా ఈ కుంభకోణంపై నజర్ పెట్టాల్సిఉంది. వ్యవహారంతో సంబంధం ఉన్న మిగతా శాఖల ఉద్యోగులపై తదుపరి ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిందే.

పాలకుర్తి కేజీబీవీ నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి

- విద్యార్థినీలకు గుడ్లు ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం
- ముత్తారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులపై మండిపాటు
- రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు
- ధాన్యాన్ని 41 కిలోలు మాత్రమే తూకం వేయాలి
- సమగ్ర సర్వే డాటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ గురుకుల, ఉన్నత పాఠశాలలో ఇటీవలే కాలంలో ఫుడ్ పాయిజన్ తో జరుగుచున్న వరుస సంఘటనలతో స్పందించిన ప్రభుత్వం గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని విద్యాశాఖ కలెక్టర్లను ఆదేశించడంతో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహారంపట్ల విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు వారాలుగా గుడ్లు అందించడం లేదని విద్యార్థినిలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ గురుకుల పాఠశాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుడ్లు అందించాల్సి ఉండగా ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. గుడ్లు సరఫరా కావడం లేదని సమాధానం ఇవ్వడం తో నిర్వాహకులపై మండిపడ్డారు. పాఠశాలలో కూరగాయల నిల్వలను, బియ్యా న్ని, పప్పుధాన్యాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినీలను పాఠ్యాంశాలపై వివరాలు అడిగితెలుసుకుని అ నంతరం వారితో కలిసి భోజనం చేశారు. గురుకుల విద్యార్థినిలు పదవ తరగతిలో పదికి పది జీపిఏ సాధించి, గణితం పట్ల ప్రత్యేక దష్టి పెట్టాలని విద్యార్థినిలకు సూచించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినిల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై మండిపాటు

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల జిల్లా కలెక్టర్ మండిపడ్డారు. గురువారం మండలంలోని అయ్యంగారిపల్లి, ముత్తారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తేమశాతాన్ని పరిశీలించారు. ఒక్కో బస్తా 41 కిలోల 300 గ్రాములు తూకం వేస్తున్నారని, బస్తాకు రైతుల నుండి రూపాయివసూలు చేస్తున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో కలెక్టర్ నిర్వాహకుల పట్ల ఆగహం వ్యక్తం చేశారు. ధాన్యంకొనుగోలు కేంద్రం ఇన్చార్జిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ధర్నా

- ఐఎస్ఐ అనుమతిలేని వాటర్ ప్లాంట్లను సీజ్ చేయాలి
- సీపీఐ(ఎం) నాయకులు జోగు ప్రకాష్, బూడిది గోపి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఐఎస్ఐ అనుమతి లేని వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి లు డిమాండ్ చేశారు. కనీస ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ప్రైవేటు వాటర్ ప్లాంట్ల ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జోగు ప్రకాష్, బూడిద గోపీలు పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు వాటర్ ప్లాంట్ పైన చర్యలు తీసుకోకపోతే పది రోజుల్లో జనగామ పట్టణ ప్రజలను చైతన్యం చేసి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, బోట్ల శ్రావణ్, పగిడిపల్లి బాలమణి, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్, మున్సిపట్ల జయ, గంగరబోయిన మల్లేష్, రాజ్ గుండె మల్లేష్ మేడ ఆనందం ఆడెపు రామ్ మల్లయ్య ఓర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిభాపూలే నేటితరానికి మార్గదర్శి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్



నవతెలంగాణ-జనగామ

సామాజిక విప్లవస్ఫూర్తి ప్రధాత అసమానతల అంతంకై పరితపించిన మహనీయుడు జ్యోతిబాపూలే నేటి తరానికి మార్గదర్శి అని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చౌరస్తావద్ద మహాత్మ జోతిబాపూలే 134 వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుటీ దేవదానం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బోట్ల శ్రావణ్ అధ్యక్షత వహించగా బోట్లశేఖర్ మాట్లాడుతూ జోతిబాపూలే నాగపూర్‌లో స్థాపించిన మొట్టమొదటి బాలిక పాఠశాల నేటి మెజారిటీ ప్రజలైన ప్రధానంగా బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ప్రపంచ తత్వవేత్త కార్ల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక కష్టజీవుల జీవితాల మార్పుకు మార్గ నిర్దేశం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వానాయకురాలు బండ సౌందర్య ఎస్ఎఫ్ఐ నాయకులు దాసగని సుమ, బుక్య యాకన్నలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వావిలాల విద్యార్థి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని గురువారం జనగామలో గల ధర్మకంచ బాలుర ఉన్నత పాఠశాలలో పునరుత్పత్తి శక్తి వనరులు అంశంపై నిర్వహించిన వ్యాసరచన జిల్లాస్థాయి పోటీలో మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని షీలా వైష్ణవి ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానం సాధించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. వైష్ణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ చంద్రభాను, జిల్లా విద్యాశాఖఅధికారి మాడిశెట్టి రమేష్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, రఘుజిలు వైష్ణవిని శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయిపోటీల్లో ప్రతిభను కనబరిచి వావిలాల ఉన్నత పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

చైర్మన్ రాంబాబు కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జిల్లాచైర్మన్‌గా మారుజోడు రాంబాబు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్‌గౌడ్ , కొత్తకొండ గంగాధర్ , గొరిగె రాజు, దామెర సాయిరాంమర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నీతినిజాయితీని గురించి మాట్లాడే నైతికహక్కు బీఆర్ఎస్‌కు లేదు

నవతెలంగాణ-జనగామ

నీతి నిజాయితీని గురించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్లలో జరగని అభివృద్ధి సంవత్సరం గడవకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు అక్కసును వెళ్లగక్కుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ లు పిచ్చికుక్క కరిసినట్లుగా మాట్లాడుతున్నారనివిమర్శించారు.ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ పనిగట్టుకుని విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. పది ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. అధికారులపై దాడులు చేయడానికి రైతులను ఉసిగొలుపుతున్నారు అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే టిఆర్ఎస్ నాయకులు అడ్డు తలుగుతున్నారన్నారు. గత 15లలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం రోడ్డున పడ్డారని తెలిపారు.బిఆర్ఎస్ వాళ్ళు ఉద్యోగాల నియామకాలు ఇయ్యకుండా 10 సంవత్సరాలు ఏం చేశారు? గాడిదలు కాసారా.? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన 100 రోజుల్లోనే 56 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్ మెంట్ క్రింద 56 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఏర్పాటు చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

రూ.200 కోట్లతో నిర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక వెసులుబాటులు చూసుకొని ఒక్కొక్కటిగా హామీలన్నీ



అమలు చేస్తుంటే హరీష్ రావు కేటీఆర్ లకు నొప్పి ఏంటని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్నాళ్లకు బోనస్ ఇస్తూ ఉంటే బోనస్ బోకస్ అని హరీష్ రావు అనడం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్ కు రెండు భయం లు ఉన్నాయి అని అవి పార్టీని హరీష్ రావు ఏం చేస్తారో అని, ఇంకొకటి గతంలో చేసిన తప్పులకు ఎప్పుడు జైలుకు పోవాల్సి వస్తుందో అని భయపడుతున్నారన్నారు.

బీఆర్ఎస్ కు అవినీతి చీడ కేటీఆర్ భయం గుప్పెట్లో ఉన్నారని, అరెస్టు కావడం పక్కా అన్నారు. ఫోన్ ట్యాంపరింగ్, రూ.55వేల కోట్ల స్కాం కాలేశ్వరం, తదితర వాటిపై కేటీఆర్, హరీష్, కేసీఆర్ లకు భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి అని ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారాలు తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సోషల్ మీడియా సిద్ధంగా ఉండాలన్నారు.

ఆధునిక గ్రంథాలయానికి కృషి : ఎమ్మెల్యే కడియం

జనగామ జిల్లా కేంద్రంలో ఆధునిక గ్రంథాలయ భవన నిర్మాణానికి కషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. మారుతున్న పోటీ ప్రపంచానికి అనుకూలంగా లైబ్రరీలో డిజిటల్ విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చర్యలు తీసుకుంటాను అన్నారు. నూతనంగా త్వరలో నిర్మించబోయే గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షలకు నిరుద్యోగ యువత సిద్ధం అయ్యేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. వైఫై కనెక్షన్, అవసరమైన పుస్తకాలు, కంప్యూటర్ ఐజేషన్, డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలి : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివద్ధి చూసి ఓర్వలేని టిఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చి న హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతుందన్నారు. బీఆర్ఎస్ నాయకుల కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి : మారుజోడు రాంబాబు, చైర్మన్

జిల్లాలో గ్రంథాలయాల అభివద్ధికి కషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆలయంలో నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎంఎంఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్గా నియమించినందుకు, అందుకు సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంక శివరాజ్‌యాదవ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శుక్రవారం నవంబర్ 29, 2024 www.navatelangana.com

వ్యవసాయ మార్కెట్‌లో డీఎస్పీ సందర్శన

నవతెలంగాణ కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను గురువారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డితో కలిసి సందర్శించారు వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు గణనీయంగా వస్తున్నందున మార్కెట్ నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో శాంతిభద్రత నిర్వహణ పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మార్కెట్లో ఉన్న సరుకులకు రైతుల శాంతి పరిరక్షణ కోసం పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు, సీఐ సర్వయ్య, ఎస్సై మురదర్‌రాజ్, మార్కెట్ డైరెక్టర్ చిత్రాల వసంతరావు, దినసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

30న మానుకోటలో జాబ్‌మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీసాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీలో 'ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్'గా మహబూబాబాద్ జిల్లా పరిధిలో పని చేసేందుకు ఇంటర్, ఆ పైన విద్యార్హతతో ద్విచక్ర వాహనంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 30న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఐ.డి.ఓ.సిలోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థులో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు



పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు బానోత్ విమల-కృష్ణ దంపతుల కుమారుడు బానోత్ జయప్రకాష్ నారాయణ జన్మదిన పురస్కరించుకొని గురు వారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకుని రికార్డులు, వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బిడ్డల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించడం గర్వకారణమన్నారు. స్వచ్ఛంద సంస్థలు సామాజిక బాధ్యతతో పని చేసే సమాజ మార్పులో భాగస్వాములు కావడం ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డీఓ ధరావత్ శంకర్, ఉపాధ్యాయులు సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్

కస్తూరిబాగాంధీ విద్యాలయానికి కుర్చీల అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని తొర్రూరు టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అన్నారు. గురువారం మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలికల విద్య-మహిళలపై హింస అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల సురేష్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, బాలికలు స్వేచ్ఛయుత వాతావరణంలో విద్య అభ్యసించాలన్నారు. స్త్రీలు హింసకు, వివక్షకు గురవుతున్న సందర్భంలో హింసకు తావులేని స్వేచ్ఛాయిత సమాజాన్ని నిర్మించడంలో బాలికలు రాబోయే కాలంలో కీలకపాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ సేవే మార్గం-సేవే లక్ష్యంగా పని చేస్తుందని దానిలో భాగంగా కస్తూరిబాగాంధీ విద్యాలయానికి అవసరమైన కుర్చీలను అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్, కోశాధికారి ఎద్దు వెంకన్న, డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్, బాతుక బుచ్చిరామయ్య, కొలుపుల శ్రీనివాస్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాయపడ్డ డ్రైవర్‌కు ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని సీతనాగారం గ్రామానికి చెందిన గుండగాని నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా గ్రానైట్ డ్రైవర్ యూనియన్ నాయకులు స్పందించారు. నరేష్ కు టుంబానికి అండగా నిలబడి రూ.30 వేలు ఆర్థికసాయం అంద జేశారు. కార్యక్రమంలో గ్రానైట్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బండారు మధు, ఆర్గనైజర్స్ ,చిలుకూరి రాజు, అంగడి నరేష్ కమిటీ మెంబర్స్ తాళ్లబద్రం, చిలుకూరు సంపత్, ఆకుల రవి, గంగాపురం వెంకన్న డి రమేష్ ,సురపు రెడ్డి కొండల్ రెడ్డి ,వీరన్న, శ్రీనివాసు ,కాటంరాజు గూగుల్ బిక్షపతి ఎండి జమీల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు

డీఈఓకు 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకం బహుకరణ

నవతెలంగాణ-కొత్తగూడ



జనవిజ్ఞాన వేదిక జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు జిల్లా కేంద్రంలోని రవి చంద్ర కన్వెన్షన్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తన గురువు గారైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్‌రెడ్డికి 'వింగ్స్ ఆఫ్ ఫైర్' అనే పుస్తకాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య అందజేశారు. ఈ పుస్తకంలో డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం గారి ఆటో బయోగ్రఫీ ఉంటుందని, అతడు నిరుపేద కుటుంబం, పేపర్ బాయ్‌గా ఉన్నత విద్యను అభ్యసించి చక్కటి నడవడిక మంచి మానవతా విలువలను కలిగి ఉండి, జాతీయ సమైక్యత భావాలను కలిగి ఉండి, ఎంతో కష్ట పడి, పలు యూనివర్సిటీల నుండి గౌరవ డాక్టరేట్స్ అందుకొని అంచలంచలుగా ఎదుగుతూ మిస్సయిల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా, భారత రాష్ట్రపతిగా ఈ భారతవనికి సేవలను అందించారు. అలాంటి గొప్ప వ్యక్తిత్వం గల మహానుభావుని ఆటో బయోగ్రఫీ పుస్తకం చదివి యువత విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని కోమటిపల్లి గ్రామంలో పాడి పశువులలో ఉచిత గర్భగోశ వ్యాధుల చికిత్స శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో 48గేదెలకు గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స అందించారు. 42 దూడలకు నట్టల మందు తాగించారు. 21పశువులకు ఇతర వ్యాధులకు సంబంధించిన చికిత్స చేశారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ ఎం రవీందర్ రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కేసముద్రం పశువైద్యాధికారి డాక్టర్ విజయ్, గోపాలమిత్ర, సూపర్వైజర్ రఘు, ఏకాంబరం సుధాకర్, ఉప్పలయ్య, సుభాని గోపాల మిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షుగర్ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



షుగర్ వ్యాధిపై తొర్రూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాలకేంద్రం వద్ద డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ, షుగర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించడానికి, షుగర్ రహిత సమాజాన్ని నిర్మించడానికి లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఇలాంటి కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్, లయన్ దామెర సురేష్, లయన్ నాల్ల కష్ణమూర్తి, లయన్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి భావిశాస్త్రవేత్తగా ఎదగాలి

డీఈఓ రవీందర్‌రెడ్డి

ఘనంగా చెకుముకి సైన్స్ సంబురాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతి విద్యార్థి భావి శాస్త్రవేత్తగా ఎదగాలని మహబూబాబాద్ డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం మహబూబాబాద్‌లోని ఆర్‌సి కన్వెన్షన్‌లో జిల్లా అధ్యక్షులు సాహితీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలో 28,000 మంది పాఠశాల స్థాయిలో పరీక్ష రాయడం చాలా అభినందించదగ్గ విషయమని, ఆ విద్యార్థులు మండల స్థాయిలో ఎంపికై జిల్లా స్థాయికి రావడం కార్పొరేట్ స్థాయిలో ఈ పరీక్ష నిర్వహించడం విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల, శాస్త్రీయ విజ్ఞాన పట్ల జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్ఐటి విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ అవగాహన కలిగేలా జన విజ్ఞాన వేదిక ద్వారా నిర్వహించే చెకుముకి సంబురాలు ఉదయం రాత పరీక్ష , అందులో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విద్యార్థులను ఎంపికచేసి మధ్యాహ్నం డయాస్ క్విజ్ ద్వారా ఎంపిక చేస్తారని, ఇది పోటీ పరీక్ష కాకుండా ఒక ఉత్సవంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలో హాజరవుతున్నారని అన్నారు. ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా, ఎందుకు? ఏమిటి? ఎలా? అని ప్రశ్నించుకొని ముందుకు సాగాలన్నారు. తొలుత ప్రొఫెసర్ కట్టా సత్య ప్రసాద్ రచించిన జీవ పరిణామం అనే పుస్తకాన్ని డిఇఓ, ఎన్ఐటి ప్రొఫెసర్ రామచంద్రయ్య చేతుల మీద ఆవిష్కరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బి నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ విజ్ఞానాన్ని సరైన రీతిలో ఉపయోగించుకుంటూ సోషల్ డాక్టర్స్ కావాలని కోరారు.ఇందుకోసం గత 16ఏండ్లుగా మహబూబాబాద్ ప్రాంతంలో జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో శాస్త్ర సాంకేతిక రంగాల ఉపయోగాన్ని, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, మందుల శ్రీరాములు, చెకుముకి కన్వీనర్ ఆకుర్తి సురేష్, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఎర్రం, రెడ్డి ఉమాదేవి, చిర్రా ఏకాంతం, ప్రతాపని మంగపతి రావు, మైన నాగయ్య, ఆర్‌వి ప్రసాద్‌రావు, తేలుకుంట్ల సునీత, భాగ్యమ్మ, రాధారపు సునిత, యు. శ్రీనివాస్, రాయిపల్లి యాకయ్య, జంపాల యాకయ్య, బయగాని రామ్మోహన్, అయినాల నవీన్, బండారు నరేందర్, డాక్టర్ పులుసం సాంబయ్య, చక్రధర్, ఓం ప్రకాష్, భూక్య నగేష్, మహిపాల్‌రెడ్డి, సుభాన్, రాజేశ్వర్, సుందర్, విజయ్ రాజ్, టి వీరభద్రం, రాజేశ్వర్, చంద్రశేఖర్, దర్గయ్య పాల్గొన్నారు. ఏకశిలా హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్, కంకర బోర్డ్, హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

మధ్యాహ్న భోజన మెరుగుదలకు శాశ్వత యంత్రాంగాన్ని నియమించాలి

టీఎస్ యూటీఎఫ్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టి కాహారం అందించటానికి శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణంలోని టీఎస్‌యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యదర్శివర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కాలంలో మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులు చనిపోవడం తరచుగా ఆస్పత్రులలో జాయిన్ అవటం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భోజన ఖర్చు రూ.5.45 పైసలుగా ఉందని, నేటి పరిస్థితుల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక స్థాయిలో రూ.10, హైస్కూల్ విద్యార్థులకు రూ.12లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం కంటి తుడుపు చర్యగా 6రూపాయల 19పైసలు పెంచడం సరైంది కాదన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గిట్టుబాటు కానప్పుడు పౌష్టికాహారాన్ని ఎలా అందిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ ఆహార నాణ్యత తగ్గిందని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, అధికారులను బాధ్యులను చేస్తూ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారం కాదని అన్నారు.పాఠశాలల్లో పరిశుభ్రమైన వంట గదులను నిర్మించాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీపై అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం మధ్యాహ్నం భోజన నాణ్యతలను పరిశీలించేందుకు ఎంఈఓలను, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులను, ఇతర ఉన్నతాధికారులను పాఠశాలల్లో పర్యవేక్షణకు పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అవా రి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్, ఎస్ .స్వప్న, కోశాధికారి కె. నాగ మల్లయ్య, కార్యదర్శులు నామా వెంకటేశ్వర్లు, ఎం వీరస్వామి, ఎస్ జనార్ధన చారి, డి. మంజుల, పి మంజుల, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.వివేక్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రవీణ్ మహేష్ వినయ్ యాకన్న పాల్గొన్నారులి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మదర్ తెరిసా సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టల్లో ఫుడ్ పాయిజన్లు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ నాయకులు

కురవి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినిలకు మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని గురువారం ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్ నాయకులు శ్రీకాంత్, అనిల్, రమేష్, మురళి, ఐశ్వర్య, మమత, శ్రేయ పాల్గొన్నారు.

బయ్యారం : రాష్ట్రంలో రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని,రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్, విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాష్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయకులు లోకేష్, రహీం, అంజలి, కల్యాణి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు

నవతెలంగాణ-గార్ల





తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఎల్లప్పుడూ రాజీలేని పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని అ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.మంగయ్య అన్నారు. స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సుందర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన యూటిఎఫ్ మండల మహసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవడానికి, ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకోవడానికి యూటిఎఫ్ చేసిన అనేక పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని చెప్పారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై నిర్వహించే పోరాటాలలో కలిసి వచ్చేందుకు ఉపాధ్యాయులు యూటిఎఫ్‌లో చేరాలని కోరారు. అనంతరం యూటిఎఫ్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మాచర్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా షరీఫ్, ఉపాధ్యక్షులుగా కె. దేవేందర్, ఆర్థిక కార్యదర్శిగా అబ్దుల్ ఖదీర్ కార్యదర్శులుగా జె.సుశీల, జి.పూల్‌సింగ్, స్వర్ణలత, రాజేశ్వరి, అశ్వినివర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఎస్ మంగయ్య,జి.భద్రునాయక్‌లు వ్యవహరించి నూతనంగా ఎన్నికైన కమిటీ చే ప్రమాణం చేయించారు.అనంతరం గోపాలపురం పాఠశాలలో పిజిహెచ్‌ఎంగా విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందిన డి.పద్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల మహసభలో నాయకులు సుబ్బారావు, మధు,రజని పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

రూరల్ సీఐ సర్వయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్, ప్రిన్సిపాల్ జేయశ్రీ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ సిఐ సర్వయ్య మాట్లా డుతూ.. విద్యార్థులు సైబర్ క్రైమ్, మూఢ నమ్మకాలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్నారని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి సమాజానికి సైబర్ నేరగాలతో మోసపోతున్న వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. గురుకులంలో చదువుతున్న విద్యార్థినులు గుర్తు తెలియని వ్యక్తులతో మాట్లాడొద్దని, తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు వేరే వ్యక్తుల ద్వారా చేయవద్దని సూచించారు. అనంతరం ఇటీవల పాఠశాల విద్యార్థిని వెస్ట్ బెంగాల్‌లోని కలకత్తాలో జరిగిన నేషనల్ చెస్ పోటీల్లో పాల్గొన్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రవళికకు శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆశాకుమారి, స్వప్న, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల



మిర్చి రైతులు తెగుళ్ళు, పురుగుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సకాలంలో యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్, ఎవో కె.రామారావులు రైతులకు సూచించారు. మండలంలోని గోపాల పురం, పినిరెడ్డి గూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో గురువారం మిర్చి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పంట ప్రస్తుతం పూత,కాత దశలో ఉందని ఈ దశలో కేవలం యూరియా, పొటాష్ వంటి ఎరువులను మాత్రమే వేయాలని, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడరాదన్నారు. నల్ల తామర పురుగు నివారణకు జిగురు పూసిన పసుపు,తెలుపు, నీలి రంగు అట్టలను తోటలో ఎకరకు 20 చొప్పున అమర్చుకోవాలని, వేప నూనె, డైఫెంతిరన్‌ను పిచికారీ చేయాలని, సలహాలు సూచనల కొరకు వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తలను సంప్రదించాలని కోరారు. పంటలను పరిశీలించిన వారిలో ఎఈ వో రాజ్యలక్ష్మి, రైతులు ఉన్నారు.

సీపీఐ(ఎం) అధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-గార్ల



ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్‌లో చికిత్స పొందిన మండల పరిధిలోని గుంపెళ్ల గూడెం గ్రామంలో బుడగ జంగాల కాలనీకి చెందిన పేర్ల సరితకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా మంజూరైన రూ.25,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను మంగపతిరావు భవనంలో గురువారం సీపీఐ(ఎం) నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు సరిత సీఎంరిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి, స్థానిక సీపీఐ(ఎం) నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కును అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యావతి, రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్‌రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో ఆధార్ సెంటర్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ యూనియన్ బ్యాంకులో ఆధార్ సేవలు ఏర్పాటు చేసినట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ బ్యాంకు మేనేజర్ అలెగ్జాండర్ తెలిపారు. గురు వారం యూనియన్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొత్త ఆధార్ కార్డు కోసం నమోదు చేయడానికి ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్డేట్ చేయడానికి ప్రజలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రాలు పౌరులు కొత్త ఆధార్ కోసం నమోదు చేసుకోవడంలో సహాయపడతాయన్నారు. ఈ మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ, ఇంటిపేరు మార్పు, ఫొటో, వేలి వంటి బయోమెట్రిక్ నవీకరణ వంటి ప్రస్తుత ఆధార్ డేటాను నవీకరించడం వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. 15ఏండ్ల మధ్య పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్‌ను అప్డేట్ చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 77807 37122 సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ స్రవంతి, తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న 41మంది విద్యార్థినులకు గురువారం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్ స్టడీ మెటీరియల్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థినులు పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు.స్టడీ మెటీరియల్ అందించిన బుడిగె సతీష్‌గౌడ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భూపతి శ్రీను, ఈసం గణేష్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి 'బొడ్డు వెంకన్న' చేయూత

50కేజీల బియ్యం.. రూ.3వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడలోని ఉల్లేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఉల్లెందుల లింగయ్య మరణించారు. గురువారం ఆయన కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ నాయకులు బొడ్డు వెంకన్న, నవిల సావిత్రమ్మ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మృతుని భార్య సుక్కమ్మ 50కేజీల బియ్యం, రూ.3వేలు ఆర్థికసాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోల మల్ల య్య, ఉల్లోజు జానయ్య, బొడ్డు వీరన్న, ఉల్లేందుల ప్రభాకర్, బంటు వెంకన్న, నవిల గోపయ్య, పాల్వాయి వెంకన్న, బంటు ఎల్లయ్య, బొడ్డు ఉపేందర్, కంచనపల్లి ఉప్పలయ్య, గుండా రామన్న, నక్క రాము, ఉల్లెందుల బిక్షం, ఉల్లెందుల రామన్న, చింతోజు ధనమ్మ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగరావు అన్నారు. గురు వారం మండలంలోని వెలికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి తహసీల్దార్, ఎంపీడీఓలు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఏ రోజు ఏమీ వండుతారో ప్రదర్శనకు ఉంచాలని హెచ్ఎం ఉమాదేవికి సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం వల్లే అన్నం ముద్దగా మారుతుందని, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు మానుకోటలో దీక్షా దివస్

నవతెలంగాణ-మహబూబాబాద్

నవంబర్ 29న దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మానుకోట జిల్లా ఇన్చార్జి కొండబాల కోటేశ్వరరావు కోరారు. గురువారం మహబూబాబాద్‌లో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోతు కవిత క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాక సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, బీఆర్ఎస్ నాయకులు మర్నేని వెంకన్న, బాణోత్ రవి కుమార్ నాయక్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ నాయక్, ఎర్రబెల్లి మాధవి, మంగళంపల్లి శ్రీనివాస్, తేళ్ల శ్రీనివాస్, నాయిని రంజిత్ పాల్గొన్నారు.

పెద్దవంగర : నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా బీఆర్ఎస్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించే దీక్ష దివాస్‌కు మండలం నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్ కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్‌లు విశ్వనాధుల జ్ఞానేశ్వరచారి, చింతల భాస్కర్, మాజీ ఎంపీటీసీ పసులేటి వెంకట్రామయ్య, రాసల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ గోవింద్ హరి'కి ఘన సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం సందర్శనకు గురువారం పుష్పగిరి విట్రియో ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ గోవింద్ హరి రాగా ఆయనను హరిత హెూటల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు, హాస్పిటల్స్ ఇన్‌చార్జి మహేంద్ర యాదవ్, మాజీ జెడ్పీటీసీ,పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, మంత్రి శ్రీధర్ బాబు పీఏ ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ముల్కల్ల మనోజ్ రెడ్డి , దాసరి కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట గ్రా మంలో గురువారం డీఆర్డీఓ నరేష్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఇంద్రావతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను స్థానిక రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. కమిటీ సభ్యులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు లేకుండా చూసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ గోవింద్, ఏపీఎం రాజ్ కుమార్, ఎం ఎస్ ప్రెసిడెంట్, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలోనూ 108 లేక పడిగాపులు !

ప్రమాదవశాత్తు గుళికలు మింగిన చిన్నారులు
గ్రామస్తుల సహకారంతో
ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు కవలలు(2 సంవత్సరాలు) తోట జ్ఞానేశ్వర్, తోట జ్ఞానవి ఇంటి పక్కన ఉన్న ఇంట్లో ఆడుకుంటుండగా మిర్చి తోటలకు సంబంధించిన విష గుళికలు తిన్నారు. వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు వారి తల్లిదండ్రులు, కుటుంబీకులు తీసుకెళ్లారు. రిజిస్టర్‌లో పేర్లు కూడా నమోదు చేయకుండా ఏటూరునాగారం వెళ్లాలని పంపించారు. గంట తరువాత తిరిగి మళ్లీ వైద్యశాలకు రావడంతో రిజిస్టర్‌లో బాధితుల వివరాలు నమోదు చేసుకొని ఏటూరునాగారం రెఫర్ చేసారు. కాగా 108 వాహనం అందుబాటులో లేక పోవడంతో పడిగాపులు పడ్డారు. చేసేదేమీ లేక ప్రాణాపాయస్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులను గ్రామస్థుల సహకారంతో ప్రయివేట్ వాహనంలో తరలించారు. అయితే 108 వాహనం మరమ్మతులకు గురి కావడం, సమయానికి సిబ్బంది సైతం అందుబాటులో లేకపోవడంతో ప్రయివేట్ వాహనం ఆశ్రయించినట్లు బాధితులు పేర్కొన్నారు. కాగా, ఏజెన్సీలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందటం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు పేర్కొన్నారు. వెంకటాపురం వైద్యశాలలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం సమయానికి 108 వాహనం లేకపోవడం వల్ల పేదలకు వైద్యం అందటం లేదని వాపోయారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు.



జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్‌పూర్ మండలం లోని మహాదేవపూర్, అన్నారం సూరారం గ్రామాలలో చేపడుతున్న పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి అసోద కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. పశుగణనకు సంబంధించిన పోస్టర్లను స్థానిక పశువైద్యశాలలో ఆవిష్కరించారు. మండలంలో జరుగుతున్న పశుగణన సర్వేతో పశు సంపద డేటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. పశువుల గణనకు వచ్చే అధికారులకు పశుపోషకులు సహకరించాలని కోరారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ అవకాశాన్ని పాడి రైతులు ఉప యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి రాజబాబుగౌడ్, సిబ్బంది హరినాయక్, కళ్యాణ్, నాగభూషణం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుడుంబా విక్రయిస్తే చర్యలు

ఎస్సై శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల

నిషేధిత గుడుంబా తయారుచేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎస్సై శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని గిద్దముత్తారం తండాలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. దాదాపు 50 ఇళ్లను తనిఖీ చేసి 60 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా, 300 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం చేసి ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో ప్రమాదకర ఇబ్బందులు తలెత్తితే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిషేధ గుడుంబా, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను తయారుచేసిన విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 ఎండి శాఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన'

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ దేవి. కొయ్యూరు ఏఎస్ఐ హరి కేశవరావు, మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కౌటాల జాతర ప్రతుల ఆవిష్కరణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరుల ఆరాధ్య దైవం కంకాలమ్మ-కేతేశ్వర కౌటాల జాతర ప్రతులను గురువారం ఆవిష్కరించారు. భూపాలపల్లి మండల అధ్యక్షులు గైని చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా జిల్లా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గని రమేష్, పెద్ది పృథ్వీ హాజరై మాట్లాడారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో కొలువైన స్వయంభు కంకాలమ్మ కేతేశ్వరుల జాతరకు జిల్లా నుండి మేదరులందరూ తరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పాడి రాజయ్య, కోశాధికారి పర్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రేపాల వేణు, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మసున సంపత్, గణపురం మండల అధ్యక్షులు చందా ప్రసాద్, మహిళా నాయకురాలు మసున జయ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కోటగుళ్లలో కార్తీక వనభోజనాలు


వేద పండితులకు ఘన సన్మానం

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో, కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దక్షిణ ముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు, వేద పండితులు గోవర్ధన వేణు గోపాలాచార్యులు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్, కోటగుళ్ళు అర్చకులు, జూలపల్లి నాగరాజును సన్మానించారు.

సర్వే ఫామ్‌లను త్వరగా ఆన్లైన్ చేయాలి

నవతెలంగాణ-గణపురం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆన్లైన్ సర్వే ఫామ్‌లను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ ఎం సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య తెలి పారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సర్వే వివరాలు, ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు.

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆర్థికసాయం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన బీఆ ర్ఎస్ సీనియర్ నాయకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబీకులను జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కొంతమంది సీనియర్ నాయకులు కలిసి 76 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ భద్రయ్య బీఆర్ఎస్‌లో ఉద్యమ కాలం నుండి నిరంతరం కృషి చేశా డని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య, జాగ తి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి అశోక్ గౌడ్, సుభాష్ రెడ్డి మాజీ ఎంపిటిసి కుక్కల శ్రీను, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన గొంది నాగేశ్వర్ రావు గారి కుమార్తె వివాహం గురువారం ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, సీనియర్ నాయకులు, ఎండి రఫిక్, కాక లింగయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎట్టి జగదీశ్, మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్, శివరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జల్ల మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మాధరి రామన్న, జాగృతి మహిళ అధ్యక్షులు పుర్రి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపుర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మామిడాల రామక్క అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, సీనియర్ నాయకులు ఓడేటి రాజిరెడ్డి, ఓడిటి లచ్చిరెడ్డి, కొయ్యల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఎనగం టి భద్రయ్య ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతిచెందింది. గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబాన్ని పరామర్శించంచి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ సూచనల మేరకు రూ.10,000 నగదు, బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, జిల్లా నాయకులు తండాల శ్రీను, మాజీ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం మాజీ మండలాధ్యక్షులు బత్తిని రాజు గౌడ్, రాపోలు సంజీవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మొక్క శ్రీను, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ గురుకులాలలో ఫుడ్ పాయిజన్ కావడం ఒక విద్యార్థి మృతి చెందడంపై నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఏబీవీపీ టౌన్ అధ్యక్షులు బుర్ర అభిజ్ఞ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని అన్నారు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో నాణ్య మైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. బుర్ర అవినాష్, అజయ్, రోహిత్, హరికుమార్, అజయ్, శివ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు దీక్షా దివస్ జయప్రదం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

నేడు జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ గురువారం పిలుపునిచ్చారు. ఈనెల 29న (నేడు) ఉదయం 10 గంటలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి ములుగు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉద్యమకారులు, కార్యకర్తలు మహిళ నాయకురాలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, హాజరై విజయవంతం చేయాలన్నారు.

విజయవంతం చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-టేకుమట్ల

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం భూపాలపల్లి పార్టీ ఆఫీసులో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, విజయవంతం చేయాలని బీఆర్ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ కోరారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆధ్వ ర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ గ్రామాల అధ్య క్షులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని దీక్ష విజయవంతం చేయాలన్నారు.

దీలావర్‌పూర్ రైతులతో చర్చకు వస్తారా ?

మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ- ములుగు

దీలావర్‌పూర్ రైతులతో చర్చకు వస్తారా అని కేటీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ప్రశ్నించారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. అసెంబ్లీ లో కూడా దీని మీద చర్చ పెట్టడం జరుగుతుందని, స్పీకర్ ముందు అన్ని ఆధారాలు పెట్టి చర్చ పెడతామన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ లలో రాత్రికి రాత్రి రైతులను ఊర్లు ఖాళీ చేయించారని, తాము అలా చేయడం లేదన్నారు. దిలావర్‌పూర్‌లో గ్రామ సభలు జరుగుతున్నాయని తర్వాత ప్రభుత్వం ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటన మీద ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర మంత్రులు శైలజను పరామర్శించారన్నారు. బాదిత కుటుంబానికి అండగా నిలిచి, ఆ విద్యార్థికి 25 రోజులు చికిత్స అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఫుడ్‌పాయిజన్ ఘటనలు జరిగాయని, విద్యార్థులు మరణించినా పట్టించుకోలేదని, పైసా పరిహారం ఇవ్వలేదన్నారు. హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ మీద కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయని అన్నారు. అధికారులు ఎవరైనా కుట్రలకు సహకరిస్తే చర్యలు తప్పక తీసుకుంటామన్నారు.

బ్యాలెట్ పేపర్ విధానం కుదరదు

స్పష్టం చేసిన సుప్రింకోర్టు : తహసీల్దార్ బాద గిరిబాబు

నవతెలంగాణ -తాడ్వాయి



"ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఓటింగ్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటీషన్ సుప్రీంకోర్టు తోసిపుచ్చిందని, బ్యాలెట్ పేపర్ వి ధానం కుదరదని స్పష్టం చేసిందని" స్థానిక తహసిల్దార్ బాద గిరిబాబు తెలిపారు. బ్యాలెట్ పేపర్ తో ఓటింగ్ చేపట్టాలని కోరుతూ ఈకే పాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని అన్నారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్ జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మసనం చేపట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపో యినప్పుడు మాత్రమే ఈవీఎంలు ట్యాపింగ్ అయ్యాయని పలువురు నేతలు అంటున్నారని, గెలిచినప్పుడు ఏమీ మాట్లాడడం లేదని తెలిపిందని తెలిపారు. అందుకే ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నామని వీటన్నిటిపై చర్చకు ఇది వేదిక కాదని స్పష్టం చేసిందని తెలిపారు.

ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ సమావేశం

ఎంపీడీవో సుమన వాణి


నవతెలంగాణ -తాడ్వాయి



2023- 24 కు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కింద చేసిన పనులకు గాను ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమన వాణి తెలిపారు. గురువారం మండలంలోని ఎంపీడీవో (ఉపా ధి హామీ) కార్యాలయంలో సోషల్ ఆడిట్ బృందాలతో సమీక్ష సమావేశం నిర్వ హించి సుమన వాణి మాట్లాడారు. 01-04- 2023 నుంచి 31- 03- 2024లో జరిగిన రూ.1.70కోట్ల పనులపై 15 రోజులు ఆడిట్ నిర్వ హిం చినట్లు తెలిపారు. మండలంలో గ్రామపంచాయతీకి మూడు రోజులు చొప్పు న ఆడిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం తొమ్మిది బృందాలుగా విడిపోయి ఫస్ట్ విడుతలో 9 గ్రామపంచాయతీలు, రెండో విడతలో 9 గ్రామ పంచాయతీలు ఇంటింటికి తిరిగి ఆడిట్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం అధికారులు, సిబ్బంది, ఉపాధి హామీ సోషల్ ఆడిట్ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద పూలె వర్ధంతిని జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసమానతలు లేని సమాజం కోసం అందరూ కలసి కట్టుగా పోరాడి హక్కులను రక్షించుకోవాలని అన్నారు. పూలె ఆశయాలు కొనసా గించాలని కోరారు. బీసీ కుల సంఘాల నాయకులు పంతకాని శ్రీనివాస్, ఆ న్నారి ప్రకాష్, కరెంగుల బాపూరావు, గడ్డం స్వామి, అడ్డురి కిష్టయ్య కన్నె బోయిన ఐలయ్య పెండ్యాల నరసింహ స్వామి, చెన్నూరీ చంద్రయ్య తిప్పరి రవి శ్రీపతి, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీధర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

సారధి కళాకారుల కళాయాత్ర

నవతెలంగాణ - ములుగు



ములుగు సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి రఫీక్ పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండీ రహీముద్దీన్ కళాబృందం గురువారం ములుగు మండలం కాసిందేవిపేట, దేవగిరిపట్నం, జగ్గన్నపేట గ్రామాల్లో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢన మ్మకాలను నమ్మొద్దని పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగా హన కల్పించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం చేసు కోవాలని, ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి, గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

నేడు రైతు పండుగను విజయవంతం చేయాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ తేజోవతి

నవతెలంగాణ- ములుగు



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు జిల్లా కేంద్రంలో జరిగే రైతు పండుగను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ తేజోవతి పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 28, 29, 30 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు పండుగను తెలంగాణ ప్ర భుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న పథకాల వివరాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు సురేష్‌కుమార్, ములుగు మండల వ్యవసాయ అధికారి పరమే శ్వర్, విస్తరణ అధికారులు బొంతల రవి, సొల్లేటి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు దొర్లకుండా చూడాలి

అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటా ఎలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా ఆన్లైన్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాటా ఎంట్రీ సెంటర్‌ను అదనపు కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. సర్వేలో నమోదు చేసిన ప్రతీ అంశాన్ని ఆన్లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఆన్లైన్ డాటా ఎంట్రీ వేగంగా కొన సాగించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. డాటా ఎంట్రీని అత్యంత గోప్యంగా ఉంచాలని, ఇతరులను డాటా ఎంట్రీ కేంద్రంలోకి రానివ్వొద్దని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీఓ బాబు, ఎంపీఓ వీరస్వామి, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. అలాగే మల్హర్ మండలంలోని డాటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆపరేటర్లు ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అనం తరం తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ శ్యామసుందర్, సూపరింటెండెం ట్ మూర్తి, ఎంపీడీ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బం ది పాల్గొన్నారు.

న్యాస్ పరాక్ సర్వేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



డిసెంబరు 4న జరిగే న్యాస్ పరాక్ (పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024) సర్వే ను విజయవంతం చేయాలని న్యాస్ జిల్లా లెవెల్ కో ఆర్డినేటర్ ఎస్ రమేష్, జిల్లా అకాడమీక్ కో-ఆర్డినేటర్ కె లక్ష్మణ్ కోరారు. గురువారం చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, గోరికొత్తపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన సూపర్ వైజర్లు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఆయా మండలాల్లో ఎంపికైన పాఠశా లల్లో సర్వే విజయవంతం చేయడంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర కీలకమన్నారు. సర్వే సంర్భంగా విద్యార్థులు 100శాతం పాఠశాలలకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓఎంఆర్ షీట్లలో జాగ్రత్తగా బబ్లింగ్ చేయించాలని సూచించారు. ఎంఈవో కోడెపాక రఘుపతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థుల విద్యా సామర్థ్యలను తెలుసుకునేందుకు న్యాస్ పరాక్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్పీ రతన్‌సింగ్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



మీతో పాటు నేనూ...

కేజీబీవీలో భోజనం చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ రాహుల్ శర్మ భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వసతి గృహాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో ఆహార నాణ్యత పరిశీలనకు విద్యార్థులతో ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు ప్రతి శుక్రవారం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయాలని సూచించారు.

మల్లారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పాటించాలని ఆదేశించారు. నాణ్యత లోపించిన వస్తువులను వాడరాదని సంబంధిత ఎస్ఓను ఆదేశించారు. విద్యార్థులతో ముకాముఖీ చర్చ నిర్వహించి, అల్పాహారం భోజన సదుపాయాల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఆహార నాణ్యతను పాటించాలని సూచించారు. చలికాలంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్ఓ ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేశారని, కానీ మరమ్మతులు చేపించాల్సి ఉందని ఎస్ఓ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, ఎస్ఓ మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



డిసెంబర్ 6న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలి

- లిబరేషన్ పార్టీ కేంద్రం కమిటీ సభ్యుడు మూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాల డిమాండ్ చేస్తూ డిసెంబర్ 6న వరంగల్ మహానగరంలో జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు డిసెంబరు 6న జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి సికేఎం కాలేజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు మూర్తి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పార్టీల ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో, నాయకులు రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, ఎస్కే పాషా, కంది రవి, పొలబోయిన శ్రీనివాస్, ఏనుగంటి రాజలింగం, గౌస్ పాషా, మొగిలి, సదయ్య, శంకరచారి, సముద్రాల ఇస్తారి, ఓంకార్, కానుగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నర్సంపేటలో ఈ నెల 29,30 తేదీలలో నిర్వహించనున్న సిపిఐ (ఎం) 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మాదాసి యాకూబ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని నిర్వహించిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం అనేక ఆందోళన పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రజల ఆశయాలను ఆకాంక్షలకు నీరుగారుస్తూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పోడేటి దయాకర్ ఆబర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తిథి భోజనం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు పాఠశాల ఉపాధ్యాయిని సుభాషిణి సేమియా వితరణ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి ఏపీసి చైర్మన్ నీరటి జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి,మహంకాళి రామస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల పాదయాత్రలో పాల్గొన్న రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నేల 27న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రారంభమై వేములవాడ రాజన్న సన్నిధికి గురువారం సాయంత్రం చేరుకున్న పాదయాత్రలో వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు చిలువేరు రమేష్ పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి సంకల్ప దీక్ష పూని రాజన్న సన్నిధికి తెలంగాణ 33జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిలువేరు రమేష్ మాట్లాడారు. ఈ పాదయాత్రలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎండీ. అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీను,పర్వతగిరి మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు,కళాకారుల విభాగం అధ్యక్షురాలు విజయ,హసన్ పర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,కల్లెపల్లి రాజు,లక్ష్మణ్ పాల్గొన్నారు.



ధాన్యం తరలింపునకు లారీలు సమకూర్చాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపెల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని తొందరగా కాంటాలు నిర్వహించి, బస్తాలను తరలించేందుకు లారీలను సమకూర్చాలన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ బాణాల యాకయ్య, రాజు, వెంకటయ్య, కొమరయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున విద్యాలయంలో షీటీం, ఏహెచ్‌టియు భరోసా అవగాహన సదస్సు

నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో షీ టీం భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని ఎస్ఐ గంద్రాతి సతీష్, మహబూబాబాద్ షీటీం ఎస్సై సునందఅన్నారు. నాగార్జున విద్యాలయంలోని విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్‌లపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి, షీ టీం సిబ్బంది అరుణ,రమేష్, భరోసా స్టాఫ్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

మినీ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి

తుడుందెబ్బ డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడ



పంది పంపుల వాగుపై రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి తాగు, సాగు నీరు అందిచేందుకు చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగ బోయిన రవి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణంలో మండల కన్వీనర్ ఈక విజయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మండలంలోని వర్షాధారిత పంటలపైన వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి సౌకర్యం కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ కోసం మంత్రి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని ప్రజలను సమాయాత్తం చేసి రిజర్వాయర్ నిర్మాణంకోసం సమావేశం ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం ప్రజాభి ప్రాయ సేకరణకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దబోయిన సంజీవ్,అలెం జంపయ్య,బూర్క పవన్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా పూలే

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

బడుగు బలహీన అన్నగారిన వర్గాలకు అండగా జ్యోతిబాపూలే జీవితాంతం పని చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. లిమా అసోసియేషన్, పాస్, విద్యార్థి దళిత గిరిజన బీసీ మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మా పూలే జంక్షన్ ఇల్లందు బైపాస్ రోడ్ నందు ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి ఉదయం 7 గంటలకు మా అసోసియేషన్ అధ్యక్షులు పాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్‌రెడ్డి, నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మార్నెని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిరావు పూలే 134వర్ధంతి మహబూబాబాద్‌లోని 26 వార్డు, 20వ వార్డు పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్ పులిపాక నాగరాజు, వాసం దుర్గారావు, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, హేమనాయక్, గాడిపెల్లి వెంకన్న, అల్వాల ఆనంద్, లంక రమేష్, చేపూరి గణేష్ ప్రభుత్వ టీచర్లు ఝాన్సీరాణి, ప్రతిభ జక్కుల విష్ణు, నితిన్, గణేష్, రవి కిషోర్ వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా జ్యోతిబాపూలే కృషి చేశారని మాజీ ఎంపీ కవిత అన్నారు గురువారం మాజీ ఎంపీ కవితా కార్యాలయంలో పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, టీరవెళ్లి భరత్ కుమార్‌రెడ్డి, బాణోత్ రవి కుమార్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు.కార్యక్రమంలో నాయకుడు బీసీ సంఘం నాయకులు శంతన్ రామరాజు భీమా, నాయకులు వీరేందర్ రామదాసు వెంకటు బాబురావు చిరంజీవి నాజర్ పాల్గొన్నారు.

మరిపెడ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి ఆధ్వర్యంలో పూలే వర్ధంతి



వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా పూలేగారి వర్ధంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బందం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం ,నెహ్రూ, స్వప్న ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత, సుధ, మంజుశ్రీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరు : మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను గపట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షుడు గుండాల నరసయ్య, స్థానికులు ఈశ్వరయ్య, అక్కిరెడ్డి వెంకటరెడ్డి, మహేందర్, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ రాజు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ కే. సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమాశ్రమ ఉన్నత పాఠశాల బాలురలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ఈసం సురేందర్రావు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడిగ సతీష్, ఉపాధ్యాయులు బాలు నాయక్, కల్తి మల్లయ్య, ఐలబోయిన వీరయ్య,శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గార్ల: అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర పవన్ కుమార్, బానోత్ హతిరాం, బానోత్ సురేష్, యాకూబ్ పాషా, బి.అశోక్ ఉన్నారు.

ఇనుగుర్తి : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతినిమండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పప్పుల వెంకన్న, ఉపాధ్యక్షుడు మహంకాళి సలీం, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, బూర రజనీకాంత్, గుంద్రపల్లి దేవేందర్, కొనతం ప్రభాకర్, రవి, సుధీర్, వెంకటేశ్వర్లు, రవీందర్, మంగ్య నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదుర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని నిర్వహించి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిరాజ్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బాబు, సతీష్, యాకన్న అధ్యాపకేతర బందం లక్ష్మణ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో, సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మాట్లాడారు. కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకయ్య, కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, అల్బుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, కెవిపిఎస్ నాయకులు సోమారపు ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

కురవి : మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఇరుగు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తపెట్ల వీరన్న మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కిన్నెర మల్లయ్య మిర్యాల లచ్చయ్య వేదనాయకం ఇరువు సత్యం ప్రేమ్ కుమార్ ఇనుగుర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిరోల్ మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ కొత్తూరు సి ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక సారుధ్యాలలో పాఠశాల హెచ్ఎం. ఎస్ మనోహర్‌సింగ్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం పాల్గొన్నారు.

బీసీల సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయాన్ని సాధనకు పోరాడాలి

బీసీ రాజ్యాధికార సమితి మండల ఇన్చార్జి వరిపల్లి ఉప్పలయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

బీసీలంతా ఏకతాటిపై నిలిచి సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయాన్ని సాధించేంతవరకు వరకు పోరాడుదామని బిసి రాజ్యాధికార సమితి నెల్లికుదురు మండల ఇన్చార్జి వరిపల్లి ఉప్పలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విశ్రాంతి భవనంలో గురువారం బీసీ రాజ్యాధికార సమితి మండల ఇంచార్జీ వరిపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై జరుగుతున్న అన్యాయం, రాజకీయ న్యాయం, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల పైన చర్చ నంబర్ 29 ద్వారా బీసీలకు జరుగుతున్న నష్టాలు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండి ముందుండి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.మండలంలోని ప్రతి గ్రామానికి బీసీ ఉద్యమం ద్వారా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించి, బీసీ ప్రజలను చైతన్యం చేసి ఒక్క తాటి పైకి తీసుకొచ్చే



విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్, జిల్లా యూత్ ఇంచార్జీ పులిగిల్ల లింగేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పెరుమండ్ల గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కల్పించాలి

పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగయ్య

నవతెలంగాణ-బయ్యారం

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి బలోపేతం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించారు. సర్వేలో బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని, రెండో డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏజెన్సీ ప్రాంతానికి ఆనుకొని ఉన్నందున ఇక్కడ గిరిజన గిరిజనేతర ప్రజలు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతమని, వీరు అనారోగ్యానికి పాలై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకే వస్తున్న పరిస్థితి ఇక్కడ ఉన్నదని, ఏఎన్ఎం లేక రెండవ డాక్టర్ లేక సరైన వసతులు లేక చాలా ఇబ్బంది పడుతూ ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ వైపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ హాస్పిటల్స్ వారు టెస్టుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని, టెస్టులు స్కానింగ్‌లు అందుబాటులో ఉంచాలని, ఆధునిక యంత్రాలతో పాటు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్- మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, పివైఎల్ నాయకులు బత్తుల ధనుంజయ, శ్రీను, కృష్ణ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు మొట్టికాయలు వేసిన ప్రభుత్వ తీరు మారకపోవడం సరికాదని అన్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై హాస్పటల్‌లో చికిత్స పొందటం హైకోర్టు జోక్యంతో ప్రభుత్వం, అధికారులు హడావుడి తప్ప నిర్దిష్ట చర్యలు ఏమీ తీసుకోలేదని విమర్శించారు.మధ్యాహ్న భోజన పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మార్గదర్శకాలను గాలికొదిలి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి, మంజంపల్లి వీరన్న, నాయకులు జక్కుల యాకయ్య, టి యు సి ఐ నాయకులు శ్రీరాం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలి

చారిటబుల్ ట్రస్టు, గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పర్వత గిరి తహసీల్దార్ టి వెంకటస్వామి,ఎంపిడిఓ శంకర్ నాయక్ అన్నారు.మండలంలోని చింతనెక్కొండలో గురువారం 134వ, వర్ధంతి సందర్భంగా నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,బ్రాంచ్ చింత నెక్కొండ అధ్యక్షులు గటిక మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే గ్రంథాలయాన్ని, ట్రస్టును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ఎంతో మహోన్నత జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన అట్టడుగు వర్గాల వారికి అండగా నిలుస్తూ తోచిన సహాయాన్ని చేస్తూ చేయూత నందిస్తున్న మల్లయ్య గ్రంథాలయం మరియు ట్రస్టుల ద్వారా ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు,సీనియర్ సిటిజన్స్ కన్వీనర్ పల్లెపాటి రాం చందర్ రావు,బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ బోనాల సాంబయ్య,మాజీ ఎంపిటిసి దబ్బేట యాలాద్రి, పల్లెపాటి రామచందర్ రావు, సంకినేని ధర్మారావు,చలపతి రావు, పర్వతం ఎల్ల స్వామి, ఇద్దం దూడయ్య, నాగెల్లి ఉప్పలయ్య, కీర్తి సాయిలు, పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

బడుగులకు విద్య నేర్పిన ఆశాజ్యోతిఅణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మా జ్యోతి బాపూలే అని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా పాల్గొని ఆయన పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ భారతదేశం మనువాద చీకటి రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు వెలుగుల బాటలు వేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, కెవిపిఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు



చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి నివాళులర్పించారు. మాంకాల యాదగిరి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్, భారతి మండల మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు మార్త లావణ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, సీసీలు శారద, వెంకటయ్య, ఏకాంబరం, ఎస్ ఎన్ లావణ్య, శ్వేత, అరుణ, శ్రీలేఖ, సుభాషిణి, శోభ, వాణి ,శారద, గ్యార శ్యామ్ ,ఉపేందర్, శ్రీనివాస్, రాధిక, సుజాత,అనుష, సూర్య, స్వప్న, శ్రీను పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, మాస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దపాక రవీందర్ లు హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి సీనియర్ నాయకులు బిర్రు కుమారస్వామి, యూత్ నాయకులు రమేష్ ప్రశాంత్ సురేష్ శ్రీనివాస్ లక్ష్మీ కళ్యాణి తదితర నాయకులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆర్ఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ డిపోలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసల శ్రీమాన్ మాట్లాడుతూ తొర్రూరు ఆర్టీసీ డిపోలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలుకుతూ అయ్యప్ప భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు డిపో మేనేజర్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, హిందూ ఆలయ సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మార్క సునీల్,వీహెచ్పీ వరంగల్ విభాగ్‌కార్యదర్శి శ్రీరాం ఉదయ్ కుమార్,వీహెచ్పీ వరంగల్ నగర సహాయ కార్యదర్శి ఎడెల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ములుగులో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, భరత్‌కుమార్



నవతెలంగాణ- ములుగు

నేడు ములుగులో జరిగే ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ నీ,సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి చాంద్ పాషా, నల్లెల భరత్ గురువారం కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం చేపడుతుందన్నారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరవుతారని, ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొంటున్నారని విజయవంతం చేయాలని కోరారు. కోరారు.



హక్కు పత్రాలు అందజేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హక్కు పత్రాలను తక్షణమే లబ్ధిదారులకు అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని భాస్కర్‌గడ్డ డబుల్‌బెడ్‌రూమ్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ... భూపాలపల్లి పట్టణంలో గత ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోట్ల రూపాయలను వెచ్చించినట్టు అన్నారు. ఇల్లంద ప్రెస్ క్లబ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 392 మందికి బ్లాకులు హౌస్ నంబర్లు కేటాయించి ఇచ్చినట్టే ఇచ్చి లాక్కోవడం జరిగిందన్నారు. నేటి వరకు పలుమార్లు నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు చేసినా... స్థానిక ఎమ్మెల్యే త్వరలో ఇస్తామని చెప్పు కాలయాపన చేస్తున్నారని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయమయ్యాయని, కిటికీలు ఎలక్ట్రికల్ సామాను, పైపులు ఇవన్నీ దొంగల పాలవుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు దశరథం, ప్రసాద్, రవి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 6న వరంగల్ జన సభ

విజయవంతం చేయాలి

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డిసెంబర్ 6న వరంగల్ నగరంలో నిర్వహించనున్న జనసభను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మారేపల్లి చంద్రమౌళి కోరారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో సంబంధిత కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ... వరంగల్ జన సభకు సభకు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య, కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజు, నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన పాసిస్ట్ చర్యలను తీవ్రతరం చేస్తుందని అన్నారు. ప్రజా తీర్పును గౌరవించకుండా రాజ్యాంగాన్ని అప హాస్యం చేస్తున్నదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. ఒకే దేశం ఒక ఎన్నికంటూ జమిలి పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. పెరుగుతున్న ధరలను నిరుద్యోగాన్ని ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దేశ సంపదను ఆదాని అంబానీ పెట్టుబడిదారులకు అ దోచిపెడుతుందని చెప్పారు. ఆదివాసీలు దళితులు మైనార్టీ ప్రజానీకంపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తుందని ఎద్దేవా చేశారు. ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి నిరుపేదలకు దక్కాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, నియోజకవర్గ ఇన్చార్జి చంద్రగిరి ఉదయ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి డానియల్, నీలాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సుకు గీత కార్మికులు తరలి రావాలి

కేజీకేఎస్ జిల్లా నాయకులు

రంగు సత్యనారాయణగౌడ్



నవతెలంగాణ -తాడ్వాయి

కల్లుగీత కార్మికుల సమస్య పరిష్కారానికై డిసెంబర్ 3వ తేదీలో జిల్లా కేంద్రంలో జరుగు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రంగ సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నార్లాపూర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో 9 మండలాల్లో కల్లీత కార్మికులు గీత వృత్తి చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 60 సొసైటీలు ఉండగా, అందులో 23 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు కలిగి ఉన్నాయని చెప్పారు. మిగతా 37 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు లేకుండా తాడి చెట్లు జీవనం గడుపుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ సొసైటీ లేని గీతా కార్మికులు చెట్లపై నుండి పడి ప్రమాదాల బారిన పడ్డ గీత కార్మికుల బాధలు వర్ణణాతీతం అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన గీతకార్మికుల హామీలను అమలుపర్చాలన్నారు. ఏజెన్సీలో రద్దైన గీతకార్మికులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గీతా కార్మికులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూషబోయిన రవికుమార్, సమ్మయ్య, నిమ్మల బాలరాజు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల పోస్టులు పెంచి.. నియామకాలు చేపట్టాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

జంపాల రవీందర్



నవతెలంగాణ- ములుగు

సెకండ్ ఏఎన్ఎంల పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలని, డిసెంబర్ 2 నుండి 28వరకు ప్రిపరేషన్ హాలీడేస్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు. గురువారం డీఎంహెచ్ఓ గోపాలరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ డిసెంబర్ 29న నిర్వహించే పరీక్షలకు గతంలో విడుదల చేసిన 1931, పోస్టులకు అదనంగా పెంచి నియామకాలు చేపట్టాలని కోరారు. వయసు రీత్యా అవకాశం లేని రెండవ ఏఎన్ఎంలకు 10,లక్షల రూపాయలు లైఫ్ టైం గ్రాట్యుటీ కింద రిటైర్డ్ మెంట్ సమయంలో ఇవ్వాలని అన్నారు. 100 శాతం, గ్రాస్ సాలరీ తక్షణమే అమలు చేయాలని, పరీక్ష రాసినా కూడా ఉద్యోగం పొందలేని సెకండ్ ఏఎన్ఎంలకు ఫలితాల అనంతరం 100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరీక్ష సిలబస్‌లో చేసే వర్క్ ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలనీ, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరారు. పిహెచ్‌సిలలో ఏఎన్ఎంలను ఓపీ డ్యూటీలు చేయిస్తున్నారనీ, ఒక ఓపీ ఏఎన్ఎం ఉండేలా ఏర్పాటు చేసి తద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు పి సరోజన,కోడి సుజాత, కొమురం సుజాత, సంపూర్ణ, లక్ష్మి, స్వప్న, శోభారాణి పావణి, భాగ్య, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత,తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

నేడు జిల్లా కేంద్రంలో జరుగనున్న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలం అన్ని గ్రామాల్లో కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. నెల్లుట్ల నల్ల రాహుల్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరై మాటాడారు. నేడు జనగామ జిల్లా కేంద్రంలో జరగబోయే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జన్నోజుల సుధీర్ రెడ్డి, నల్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య , ఎదునూరి నరేష్ ,మైనారిటీ నాయకులు ఎండి ఆజాం, ఎండి రియాజ్, ఎండి అక్బర్, ఎండి అంజద్, మాజీ వార్డ్ మెంబర్ జగ్గం అశోక్ , మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్, మండల యూత్ అధ్యక్షులు గట్టగల శ్రీహరి సోషల్ మీడియా అధ్యక్షులు గాదపాక విష్ణు, కన్నెబోయిన రామచంద్ర యూత్ అధ్యక్షులు గొంగల్ల రాజు, యువజన నాయకులు దామరుప్పల దశరథ పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. గురువారం ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా జిల్లా స్థానిక, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పుంజాల చైర్పర్సన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సిపిఓ సుబ్బారావు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి,మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్జిఓ అధ్యక్షులు రఫీక్, టిఎన్జిఓ అధ్యక్షులు వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ, ప్రజాపాలన విజయోత్సవంపై కళాయాత్ర

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర జనగామ జిల్లా కలెక్టర్ , జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి డీపీఆర్వో పల్లవి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయో త్సవాల సందర్భంగా జనగామ టీమ్,తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళ యాత్ర లో భాగంగా గురువారం మండలం లోని నేలపోగుల, వడిచెర్ల, వనపర్తి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ, ప్రజాపాలన విజయోత్సవ పై కళాయాత్ర చేపట్టారు. వారి తమ ఆటపాటల ప్రదర్శనలతో ప్రజలను చైతన్యం చేశారు. జనగామ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల అధ్యక్షులు గట్టగల్ల సంజీవ,పిస్సింటి రత్నం, బానోత్ గణేష్, కేమిడి కనుకరాజు, శ్రీనివాస్, చందు, స్వప్న, పద్మ, రంజాన్ బీ, చామంతి, మమత తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగ మహాసభను విజయవంతం చేద్దాం

చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండగను విజయవంతం చేద్దామని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నిటినీ అమలుచేస్తున్నామన్నారు. రైతుభరోసా ను కూడా ఈ సంక్రాంతి పండుగ వరకు రైతుల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు. ఈ నెల 28 నుండి 30 వరకు రైతు పండగ కార్యక్రమం చేపట్టిందని, 30న మహబూబ్ నగర్ లో భారీ రైతు బహిరంగసభ ఉందని అన్నారు. కాగా ఏడాది పాలన పూర్తైన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నేటి దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలిరావాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న కెసిఆర్ చేపట్టిన నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం గండ్ర దంపతులు తలపెట్టిన దీక్ష దివాస్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి గురువారం తెలిపారు.

ఐనవోలు : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు హనంకొండ జిల్లాలో బాలసముద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంల లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందరావురావు పిలుపు నిచ్చారు.

గొల్ల కురుమలనూ.. ప్రభుత్వమే ఆదుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



గొల్ల కురుమలను ప్రభుత్వమే ఆదుకోవాలని గొర్రెల మేకల దార్ల సంఘం మండల అధ్యక్షుడు కడారి సురేందర్ అన్నారు. గురువారం జిఎంపి ఎస్ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ బద్రి నాయక్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు కడారి సురేందర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల,కురుమలకు గత ప్రభుత్వం రెండో విడత గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని అన్నారు.వాటికి బ దులుగా రూ.లక్షల రూపాయల తో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయాలని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమల ఆధార పడాల్సిన అవసరం లేదని తెలిపారు. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారని వారు అన్నారు. 50ఏళ్లనిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు.

గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని వాటిని ప్రభుత్వం నివారించాలని, కుక్కలదాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంగ రమేష్, కురుమసంఘం అధ్యక్షులు అల్లి సమ్మయ్య, గడ్డం ఇస్తారి, కురుమ సంఘం యూత్ కోరే పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విస్తరణకు ప్రజా సంఘాలు కీలకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలు కీలకమని, ఆ వైపున ఉద్యమించాలని, అదేవిధంగా పార్టీ విస్తరణకు ప్రజా సంఘాలు పనిచేయాలని జనగామ మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రిన్సిపాల్‌గా సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల స్టడీ సర్కిల్ జరిగింది. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఐ పార్టీ ప్రజా సంఘాలు అనే అంశంపై జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్ రాజారెడ్డి బోధిస్తూ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ, ఏఐటియూ సి, ఏఐఎస్ఎఫ్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించి ఉద్యమ పోరాటాలు నిర్వహించాయని, అందులో ఏఐటియూసి ఆధ్వ ర్యంలో 20వేల మంది కార్మికులు, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి లోకం మొ త్తం ఉద్యమించాయని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ఎస్టాలిన్, ప్రజా సంఘాల నాయకులు ఉట్కూరు రాములు, మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, మంచాల రమాదేవి, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, శంకర్ నాయక్, మంచాల తిరుపతి, గడ్డం లలిత, రసమల్ల దీనా, గుంటి రాజేందర్, లావుడ్య రమాదేవి, రసమల్ల కుమార్, భూక్యా స్వరూప, దర్శుల రాంమూర్తి, వేల్పుల చరణ్, సిపతి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాకకు చెందిన నక్క ప్రశాంత్ ఇటీవల వరంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ సభకు హాజరై తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరకాల ఏఎంసి డైరెక్టర్ వైద్యుల వెంకట రాజిరెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి ఐరబోయిన రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ముస్కుల నరేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం సభ్యులు తుడుం మహేష్, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి ప్రశాంత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. రూ.10వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నాలిక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వలి హైదర్, దుబాసి కష్ణమూర్తి, బగ్గి బిక్షపతి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పూల సదానందం, శశికిరణ్, రమేష్, మస్తాన్, రవి, కుమార్ పాల్గొన్నారు.

దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దీక్ష దివస్ విజయవంతం కావాలని బీఆర్ఎస్ ఉద్యమకారులు కుటుంబ సభ్యులు అందరు కలిసి గురువారం ర్యాలీ తీయడం జరిగింది. నేడు జరిగే దీక్ష దివస్ విజయంతం కావాలి తెలంగాణ ఉద్యమకాలు తెలంగాణ పార్టీ శ్రేణులు కదిలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రం రావటానికి కేసీఆర్ కషి వల్లనే తెలంగాణ సాధించుకున్న, యావత్తు తెలంగాణ ప్రజలు మరువని రోజు కాబట్టి మనం ప్రతి సంవత్సరం చేసుకోవాలని ఎండి నయీముద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉడుతల సారంగపాణి,ఎండి నయీముద్దీన్, చుంచుల వెంకన్న వైనాల మహేందర్, సూర శ్రీనివాస్, యాదవ్ బోయిని విజయ్ కుమార్, ఎండి మహమ్మద్, గట్టి కొప్పుల శివ, ఎస్ డి మునీర్, ఎండి హైమద్, రహీం ఎండి.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను కలిసిన టిఎన్‌జివోస్



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆ కుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యో గసంఘాల నేతలు రాష్ట్ర గ్రంధా లయ పరిషద్ చైర్మన్ డాక్టర్ రి యాజ్‌ను హనుమకొండ లో మ ర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్,కత్తి రమేష్, రామునయక్, మొయిజ్ జిల్లా బాధ్యులు ఎర్రప్రగడ, ప్రణయ్, పథి, మన్సూర్, పురుషోత్తం రాజు, రాజేంద్ర ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేయాల్సింది కేసీఆర్ దివాలా దివాస్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు దీక్ష దివాస్ చేయాలని పిలుపునిస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు చేయాల్సింది దీక్ష దివాస్ కాదని కెసిఆర్ దివాలా దివాస్ అని వీరమల్ల రంజిత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కింది అన్నారు.ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది అని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని హసన్ పర్తి మండల విద్యాశాఖధికారి రవీందర్ అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం అమలుపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం హసన్ పర్తి మండల స్థాయి సమావేశాన్ని ఎల్లాపూర్ మాంటిస్సోరి హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేజీబీవీ,టిఎస్ఆర్ఎస్ టిఎస్డబ్ల్యూఆర్ఏఎస్, మహాత్మ జ్యోతిరావు పూలే మొదలైన వసతి గహాల్లో భోజన పథకాన్ని తప్పకుండా హెచ్ఎంలు గమనిస్తూ ఉండాలని పేర్కోన్నారు. వంట పాత్రలు, భోజనాల సరుకులు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వంటగది ఎప్పటికీ పొడిగా ఉండే విధంగా చూడాలని, అదేవిధంగా మంచి పౌష్టికారం అందించాలని ఆదేశించారు. ఖచ్చితంగా క్లీన్అండ్ గ్రీన్ పాటిస్తూ మధ్యాహ్నం భోజనం వలన, ఎటువంటి ఫుడ్ పాయిజన్ జరిగే ఆస్కారం ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత హెచ్ఎంలదేనని తెలిపారు. ఆర్పీపున్నమ్‌చందర్ మాట్లాడుతూ మద్యాహ్న బోజనాన్ని అ మలుపర్చుటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్‌హెచ్ఎంలు ఆర్పీలు, సిఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్థంతి









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతి భవన్ పేరు మర్చి మహాత్మా జ్యోతబా పూలే ప్రజాభవన్‌గా నామకరణం చేసి పూలే ఆశయాలను కొనసాగిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కమలాపూర్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,కార్పొరేటర్ మామిండ్ల రాజు, పల్లకొండ సతీష్, బొమ్మతి విక్రమ్, వైస్ చైర్మన్ గజ్జి సాగర్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లహరి, బొంత సారంగం,శ్రీకర్,కవిత డివిజన్ అధ్యక్షులు పల్లపు రమేష్,కుమార్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం హన్మకొండ కెయు ఎస్డిఎల్సి సెంటర్ లోని సావిత్రి బాయి-జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైరి రవికృష్ణగౌడ్ హాజరై జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ చంద మల్లయ్య, దాడిమల్ల య్య యాదవ్, బచ్చుఆనందం, తాళ్ల సంపత్ కుమార్, డాక్టర్ చిర్ర రాజు గౌడ్, ఆరగం టి నాగరాజు, కాసగాని అశోక్‌గౌడ్, పెరుమండ్ల అనిల్,మధు, అనిల్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ నార్త్ కమిటీ ఆధ్వర్యంలో ములుగు రోడ్ లో నీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ నికి పూల మాల వేసిన అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎండగట్టి, సామాజిక అసమానతల మీద సత్య శోధన్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసిఅలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివద్ధి కోసం కషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, నిరంతరం మహిళల విద్యాభివద్ధికై పాటుపడిన ఆదర్శప్రాయుడు, సమా సమాజ స్థాపనలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే అని కొని ఆడారు ఫుల్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఇకపై రాజ్యాధికారం దిశగా ముందుకు వెళ్లాలని వారు అన్నారు వారి సేవలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పించడంతోపాటు వారు చేసిన సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక జయప్రదం కోసం నిరంతరం ప్రజలు, ప్రజా సంఘాలుగా మేధావులు అందరూ ఐక్యంగా ముందుకు సాగుతు సమస్యల సాధన కోసం ఆందోళన పోరాటాలని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నార్త్ మండల కార్యదర్శి జిల్లా సహాయ కార్య దర్శి గాదె రమేష్, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద మల్లేశం, ఇంజ పెల్లి రాజు, బచ్చలి నవీన్, మోహన్ రవి తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నీ గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అణగారిన వర్గాల కోసం నిరంతరం కషి చేసిన గొప్ప నాయకులు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఏదులాపురం తిరుపతి, చిట్టంపల్లి ఐలయ్య, చంద్రశేఖర్ గుప్త, ఆదరి రవీందర్, గజ్జల రమేష్, ఊస కోయిల ప్రకాష్, చెప్పియాల ప్రకాష్, అప్పని బిక్షపతి, జక్కుల అనిల్, జాలి ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్ అధ్యక్షతన గురువారం రోజున కాజీపేటలోని 63వ డివిజన్ అంబేద్కర్ నగర్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే తన చిన్నతనం నుండి సమాజంలో జరుగుతున్నటువంటి కుల వివక్ష, అంటరానితనం, స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు లేకపోవడం వంటి సాంఘిక దురాచారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి ఈ సాంఘిక దురాచారాలు ఆటంకంగా ఉన్నాయని, అంటరాని తనం, వివక్షతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. సమాజంలో పౌరులందరికీ సమాన హక్కులు ఉండాలని మనిషి సాటి మనుషులను ముట్టుకోకుండా ఉండే దురాచారం రూపుమాపాలని, అంటరాని వారికి ప్రత్యేకమైన హక్కుల కోసం, మంచినీరు, దేవాలయాల ప్రవేశం, గ్రామ వీధుల్లో తిరగడానికి అనుమతి కోసం అనేక విధాలుగా పోరాటాలు చేసి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించే విధంగా కషి చేశారు అని అన్నారు. పురుషులతో పాటు స్త్రీలకు సమాన హక్కులు కావాలని, స్త్రీ విద్యపై తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి ఆమె ద్వారా 1948లో పూణేలో బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించారు అన్నారు

అనేక అవమానాలను ఎదుర్కొని స్త్రీలకు విద్యను నేర్పించిన మొట్టమొదటి మహిళ గురువు మహాత్మ సావిత్రిబాయి పూలే అని ఆ విధంగా సమాజంలో ఉన్నటువంటి దురాచారాలను అరికట్టాలని అనేక పత్రికలు, నాటికల ద్వారా, తను స్థాపించిన సత్యశోధక్ సమస్త ద్వారా తీవ్రంగా ప్రయత్నించిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగ రచనలు ఎస్సీ, ఎస్టి, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించారని, అన్నారు. నేటి పాలకులు ఆ రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా మార్చే రాజ్యాంగరద్దు కుట్ర, ఆర్ఎస్ఎస్ కను సన్నల్లో మహోన్నత బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తుందని రాజ్యాంగ రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించాలని, అనేక రకాల వివక్షలపై పూలే స్ఫూర్తితో పోరాటం నిర్వహించి సమ సమాజ స్థాపన కోసం కేవీపీఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, మంద శ్రీను, నల్ల వెంకటస్వామి, చిట్యాల మహేష్, ఇసం పెల్లి దాసు, నాగేందర్, కలువల అమీనా, జువాజీ ఐలమ్మ, రాజేశ్వరి, ఇసం పెల్లి సంపూర్ణ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి అధ్యక్షతను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే గొప్ప సాంఘిక సంఘసంస్కర్త అని, సమాజంలో నెలకొన్న ఆసమానతులను రూపుమాపడానికి, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి ఎనలేని కషి చేసిన మహా నాయకుడు అని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ శేషు, సదాశివ్ మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

శాయంపేట : సమ సమాజ స్థాపన కోసం, మహిళల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రమ్మ దంపతులు అనునిత్యం పాటుపడ్డారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు జక్కుల రఘు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం శాయంపేట అంబేద్కర్ సెంటర్లో మున్నూరు కాపు సంఘం, బహుజన సంక్షేమ సంఘం, కెవిపిఎస్, దళిత సంఘం, పత్తిపాకలో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్, మారపల్లి సుధాకర్, రంగుబాబు, మసికే సదయ్య, నాగుల పవన్ కళ్యాణ్, అధ్యక్షులు పిట్టల వికాస్, అఖిల్, రిజ్వాన్, సాంబరాజు, మగ్గం సుమన్, సురేష్ కుమార్, కుమారస్వామి, రాజు, దామర కొండ కొమురయ్య పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : అణగారిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా, పూలతో పూలే చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సంతాజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, శనిగరం వెంకటేష్, బొల్లె పోగు రమేష్ బాబు, కడారి సురేందర్, బొంకూరి ఐలయ్య, గోపాల్పూర్ ఉపసర్పంచ్ స్వేచ్ఛ, రాజేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్, శనిగరపు సాహూ, నితిన్, గూడెల్లి నవీన్ కోరే పున్నం చందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ప్రశ్నించే తత్వం పాఠశాల స్థాయి నుండే పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రశ్నించే తత్వం పాఠశాల స్థాయి నుండే పెంపొందించుకోవాలని నిట్ ఆచార్యులు ఆంజనేయులు అన్నారు. జనవిజ్ఞాన వేదిక హనుమ కొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య రాములు అధ్యక్షతన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు గురువారం మండలంలోని ఉనికిచర్లలోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ పాఠశాల డైరెక్టర్ లయన్ రాజిరెడ్డి ఈ సంబరాలను ప్రారంభిస్తూ వరంగల్ త్రినగరికి నిట్ వరంగల్ తలమానికం అని అందులో పనిచేసే ఆచార్యుల ద్వారా పాఠశాల స్థాయి నుండే పరిశోధన చేసే బీజాలు పడేలా విద్యార్థులు అంది వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు మనది శాస్త్ర సాంకేతిక రంగాల యుగం హేతువుతో ఆలోచించి సైన్స్‌పద్ధతిలో జీవించినప్పుడే అద్భుతాలు సష్టించగలం అన్నారు. జిల్లాలోని 14 మండలాల నుండి 143 మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో ఫాతిమా బాలికొన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్ వర్ధన్నపేట, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లు ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14,15,16 తేదీల్లో ఆదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నిట్ ఆచార్యులు రవికుమార్, సంధానకర్త బిక్షపతి ,ధర్మ ప్రకాష్, కుమారస్వామి, దయాకర్, వేణు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి, అశోక్, బిక్షపతి, వందనలు, వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు ఇలా వచ్చారు అలా వెళ్లారు





విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు : డీఎంహెచ్ఓ అప్పయ్య

నవతెలంగాణ-కమలాపూర్

వైద్యులు ఇలా వచ్చారు అలా వెళ్లారు. వైద్యుల వేతనాలు ఫుల్ విధులు మాత్రం నిల్ కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు మధ్యాహ్న వరకే విధులు నిర్వహించి వెళ్ళిపోతున్నా సంఘటనలు అనేకం ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు వెచ్చించి ప్రజల ఆరోగ్య ధ్యేయంగా పని చేస్తుంటే వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో ప్రజలు వైద్యం కొరకు వచ్చి తిరిగి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలాపూర్ మండల పరిధిలో తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా ప్రతి సబ్ సెంటర్లో కిందిస్థాయి ఉద్యోగులతో వైద్యం చేపిస్తూ డాక్టర్లు రెండు గంటలు మాత్రమే సబ్ సెంటర్లో అందుబాటులో ఉండి వెళ్ళిపోతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన డాక్టర్ రంజిత్, హర్షిణిప్రియ, సంయుక్త, వంటి డాక్టర్లు మండల ప్రజలు మనలను పొందియున్నారు. ఇప్పుడు వైద్యులు మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ ఇష్టం వచ్చినప్పుడు అంత మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై జిల్లా వైద్యాధికారి అప్పయ్య ను వివరణ కోరగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలం జయగిరి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తాళ్లపల్లి రాజు రూ.46వేలు, గడ్డం భగత్‌కు రూ.36వేలు,రేణి కుంట్ల జయకు రూ.21,500లు, కొంగంటి రాజుకు రూ.18వేలు, ఆలేటి గట్టు స్వామికి రూ.14,500లకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల పరమేశ్వరి, అశోక్, జనగాని సంతోష్, రేణి కుంట్ల ప్రవీణ్,బొజ్జ రాజకుమార్, ఆలేటి కుమారస్వామి, రమేష్, కొత్తకొండ వెంకటేష్, ఉల్లాల అశోక్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు అభినందనలు

నవతెలంగాణ-నయీంనగర్

టీజీసీటీఏ సంఘానికి జరిగిన ఎన్నికలలో హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా గెలుపొందిన డాక్టర్ డి.సురేష్ బాబు, మహిళ కార్యదర్శిగా డాక్టర్ బి.సువర్ణ ఎన్నికయ్యారు. వీరిద్దరిని హనుమకొండ వడ్డేపల్లి పింగిలి కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ వసతిగృహాల వంట పనివారు, వంట సహాయకులకు వృత్తి నైపుణ్యత పెంపుదల, వసతి గృహ పరిశుభ్రత అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ బీసీ స్టడీ సర్కిల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు జి.రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన నూతన మెనూ అనుసరించి భోజనము ఎప్పటికప్పుడు తాజాగా అందించాలని ఇట్టి విధానములో లోపాలు ఏర్పడినట్లైతే కారకుల మీద తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో డివిజన్ ఆఫీసర్ లక్ష్మణ్ ,కె. శంకరయ్య, నాలుగవ తరగతి సిబ్బంది హాజరైనారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని కొండపర్తి కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్ఎస్ఐ వరంగంటి మాధవ లరెడ్డిలు, ఐనవోలు మాజీ సర్పంచ్ కాటబోయిన వెంకటయ్య బేతి సమ్మిరెడ్డి, గాదె ఏలీయాలు మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన మైదం రజిత, మైదం సంధ్య, కట్కూరి మమత, కట్కూరి సరోజన, మాచర్ల బాలరాజు గౌడ్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల సుమన్, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, పోలేపల్లి శంకర్ రెడ్డి, మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాడు అయోధ్య.. నేడు సంభాల్

• రెండు ఘటనలకూ సారుప్యతలు • మసీదు ప్రాంతాన్ని చేజిక్కించుకోవటానికి హిందూత్వ శక్తుల ప్రయత్నాలు





లక్నో : యూపీలోని సంభాల్.. హింసాత్మక ఘటనలతో ఇప్పుడు వార్తల్లోకెక్కింది. ఇక్కడి ప్రస్తుత పరిస్థితులు అదే రాష్ట్రంలోని 'అయోధ్య'లో గతంలో చోటు చేసుకున్న హింసను, ఘటనలను గుర్తు చేస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. రామ మందిర నిర్మాణం పేరుతో బాబ్రీ మసీదును కూల్చివేసిన హిందూత్వ శక్తులు.. ఇప్పుడు సంభాల్‌లోని షాహీ జామా మసీదును టార్గెట్ చేస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగానే అయోధ్యలోని ఫార్ములాను హిందూత్వ శక్తులు పాటిస్తున్నాయని చెప్తున్నారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపీ, మథురలోని షాహీ ఈద్గా కేసుల్లోనూ ఇదే సారుప్యతను చూడొచ్చని వారు అంటున్నారు. మసీదు ఉన్న ప్రాంతంలో ఆలయం ఉండేదంటూ మొదట కోర్టును ఆశ్రయించటం, ఆ తర్వాత సర్వేలకు న్యాయస్థానాలు ఆదేశించిటం వంటివి ఇందులో కనిపిస్తాయని అంటున్నారు. ఇప్పుడు సంభాల్ మసీదు విషయంలోనూ ఇదే జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

'అయోధ్య అంశంతో రాజకీయంగా లబ్ది పొందిన బీజేపీ'

రామ జన్మభూమిలో ఆలయ నిర్మాణం పేరుతో హిందూత్వ శక్తులు 1990 దశకంలో తీవ్ర ప్రయత్నాలనే చేశాయి. అయోధ్యలోని బాబ్రీ మసీదు ప్రాంతంలో రామ మందిర నిర్మాణం జరపాలంటూ ఆరెస్సెస్, వీహెచ్‌పీ, శివసేన, బీజేపీ వంటి రాజకీయ పార్టీలు, హిందూత్వ సంస్థలు సృష్టించిన అలజడి, విధ్వంసం అంతా, ఇంతా కాదు. చివరకు అది, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేతకు దారి తీసి, పోలీసుల కాల్పులు, మత అల్లర్లతో తీవ్ర హింసాత్మక పరిస్థితులకు కారణమైంది. అనంతరం ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరటం.. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత సర్వోన్నత న్యాయస్థానంరామ మందిర నిర్మాణానికి మార్గం సుగమం చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. అయితే, ఈ రామ మందిర నిర్మాణ అంశం.. బీజేపీకి రాజకీయంగా ఎదగటానికి తీవ్రంగా దోహదం చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అప్పటి అయోధ్య, ప్రస్తుతం సంభాల్ ల మధ్య సారుప్యతలు ఉన్నాయని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. అయోధ్యలో బాబ్రీ మసీదును టార్గెట్ చేసిన హిందూత్వ శక్తులు, చివరకు తమ పంతం నెగ్గించుకున్నాయనీ.. అదే రీతిలో సంభాల్‌లోని షాహీ జామా మసీదును లక్ష్యంగా చేసుకొనే ప్రయత్నాలు ఇప్పుడక్కడ జరుగుతున్నాయని అంటున్నారు. దీనికి తోడు రాష్ట్రంలోని యోగి సర్కారు.. ఒక వర్గం ప్రజలను పట్ల వ్యవహరిస్తున్న కఠిన తీరు కూడా సంభాల్‌లోని హింసలో ప్రతిబింబిస్తున్నదని చెప్తున్నారు.

రెండో సర్వేతో చెలరేగిన హింస

ఈనెల 24న అక్కడి షాహీ జామా మసీదులో అధికారుల సర్వే విషయమై అక్కడి స్థానికులు వ్యతిరేకించటం, ఆ తర్వాత పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర ఘర్షణ పరిస్థితులు తలెత్తిన విషయం విదితమే. ఆందోళన చేస్తున్న స్థానికులను కట్టడి చేయటానికి పోలీసులు భాష్పవాయువును ప్రయోగించటమే గాక కాల్పులు సైతం జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు ముస్లింలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, పోలీసులతో మొత్తం 30 మందికి పైగా గాయాలైనట్టు సమాచారం.

ఆ తర్వాత ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ విమర్శలకు దారి తీసింది. ఈ హింసాత్మక ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ.. బీజేపీ బాధ్యత తీసుకోవాలని అన్నారు. యూపీలోని యోగి ప్రభుత్వంపై అక్కడి ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసలు ఘటనతోనే సంబంధం లేని తమ పార్టీ ఎంపీ జియాఉర్ రహ్మన్, స్థానిక ఎమ్మెల్యే కుమారుడిపై కేసులు పెట్టటాన్ని తప్పుబట్టారు. కుట్రతో ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు జరిగేలా చేసి, వారిపై కేసులు నమోదు అయ్యేలా చేసిందని యోగి సర్కారుపై ఎస్పీ ఆరోపణ.

యూపీలోని అయోధ్య అంశంలోనూ ఇదే విధమైన హింస చెలరేగి, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందనీ, ఇప్పుడు సంభాల్ కూడా అవే పరిస్థితులను ఎదురు చూస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ విషయంలో పాలక యంత్రాంగాలు తటస్థంగా వ్యవహరించి అందరి మనోభావాలను గౌరవించాలని వారు సూచిస్తున్నారు.

జిల్లా యంత్రాంగం, పోలీసులుపై మృతుల కుటుంబాలు ఆగ్రహం

అల్లర్ల సమయంలో స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతుల కుటుంబీకులు, స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారని అంటున్నారు. మసీదు మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్, లాయర్ జాఫర్ అలీ సైతం అధికారులు వ్యవహరించిన తీరును ఎత్తి చూపారు. మసీదులోని వాటర్ ట్యాంకును సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు ఖాళీ చేయించి, దానిని తనిఖీ చేయాలని చెప్పటంతో నిరసనకారుల్లో ఆందోళన వ్యక్తమైందని తెలిపారు. మసీదుల్లో తవ్వకాలు జరుపుతారేమోనని స్థానికులు భావించారని చెప్పారు.

'టియర్‌గ్యాస్.. రబ్బర్ బుల్లెట్లే ప్రయోగించాం'

మొరాదాబాద్ డివిజనల్ కమిషనర్ ఆంజనేయ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. పోలీసుల మీదకు రాళ్లు విసిరిన నిరసనకారులను చెదరగొట్టటానికే పోలీసులు కేవలం టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారని అన్నారు. చనిపోయినవారి శరీర భాగాలకు అయిన గాయాలు పోలీసులు ఉపయోగించే ఆయుధాల వల్ల కాలేదని శవపరీక్ష నివేదికలు చెప్తున్నాయని బుధవారం ఆయన తెలిపారు. వారి శరీరంలో ఎలాంటి బుల్లెట్లూ కనిపించలేదని చెప్పారు.

సామాజిక మాధ్యమాల్లో పోలీసు కాల్పుల వీడియో వైరల్

అధికారుల వాదన ఇలా ఉంటే.. పోలీసులు తుపాకులతో కాల్పులు జరుపుతున్నటువంటి కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటం గమనార్హం. దీంతో, అధికారులు, పోలీసుల వాదనల పట్ల అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అయితే, ఈ వీడియోకు సంబంధించి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉన్నది.

రెండోసారి సర్వేపై మాకు సమాచారం లేదు : స్థానికులు

అయితే, రెండో సర్వే కోసం నవంబర్ 24న అధికారులు మసీదు వద్దకు చేరుకోవటంతో సంభాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అది తీవ్ర హింసకు దారి తీసింది. అయితే, తమకు ఈ సర్వే గురించి సమాచారం లేదని స్థానికులు చెప్పారు. రెండోసారి సర్వే విషయంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శించాయనీ, నవంబర్ 19 నాటి సర్వే కంటే పెద్ద మొత్తంలో పోలీసులు మసీదు వద్ద మోహరించారని మసీదుకు దగ్గరలో నివసించే స్థానికుడు ఇష్తియాక్ హుస్సేన్ తెలిపాడు. మమ్మల్ని ఇండ్లల్లోనే ఉండాలనీ, కిటికీలు కూడా తెరవొద్దంటూ అధికారులు, పోలీసులు ఆదేశించారని చెప్పాడు. రెండో సారి జరిపిన సర్వే గురించి తమకెవరికీ సమాచారం లేకపోవటంతో, ఏదో జరగబోతున్నదన్న ఆందోళన, భయం అందరిలో నెలకొన్నదనీ, దీంతో మసీదుకు వెళ్లే దారి పెద్ద జనంతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. రెండోసారి జరిపిన సర్వే సమయంలో హిందూ పిటిషనర్ల తరఫున 20 మంది మసీదులోకి వెళ్లారనీ, ముస్లిం సమాజం నుంచి జాఫర్ అలీ ఒక్కడే ఉన్నాడని చెప్పారు. హింసలో చనిపోయిన మృతుల కుటుంబీకులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ,తమ పిల్లలు, తల్లిదండ్రుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

'కాల్పులు జరపటంపై చర్చించుకున్న అధికారులు'

గుంపుపై కాల్పులు జరపాలని పోలీసు అధికారులు, జిల్లా మేజిస్ట్రేటు చర్చించుకుంటున్న సమయంలో తాను ఉన్నానని జాఫర్ అలీ చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే పోలీసులు జాఫర్ అలీని కస్టడీలోకి తీసుకోవటం గమనార్హం. గుంపు కాల్పులు జరిపిందని పోలీసులు చెప్తున్నారనీ, అయితే నిరసనకారులు ఒకరినొకరు చంపుకుంటారని ఆయన అన్నారు. హింసాత్మక ఘటనల అనంతరం ఇప్పుడు ఈ వాదన సంభాల్‌లోని ముస్లిం సమాజంలో వినిపిస్తున్నది. పోలీసు వాదనల్లో లాజిక్ లేదనీ, తొందరపాటుగా సర్వేకు ఆదేశించి, నిర్వహించిన విధానం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తున్నదనటానికి ఒక రుజువని అక్కడి స్థానికులు అంటున్నారు.

హింసకు ఎలా దారి తీసింది?

ప్రస్తుతం మసీదు ఉన్న ప్రాంతంలో హిందూ ఆలయం ఉండేదని హిందూ వర్గం వాదన. 1526 ప్రాంతంలో మొఘల్ పాలకుడు బాబర్ ఈ ప్రాంతంలో మసీదును కట్టాడని అంటున్నారు. మసీదులోకి హిందువులకు అనుమతివ్వాలంటూ సంభాల్ జిల్లా సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. సివిల్ జడ్జి ఆ పిటిషన్ విచారణకు ఆమోదించారు. అయితే, ఈ కేసు కూడా వారణాసిలోని జ్ఞాన్‌వాపీ, మథురలోని షాహీ ఈద్గా నమోదైన పిటిషన్ల వంటివేనని పరిశీలకులు చెప్తున్నారు. సంభాల్ కేసులోని ఎనిమిది మంది పిటషనర్లలో హరి శంకర్ జైన్ కూడా ఒకరు. వారణాసి వివాదంలో ఈయన కూడా ఒక పిటిషనర్, లాయర్ కావటం గమనార్హం.

నవంబర్ 19న పిటిషన్ దాఖలు కాగానే, పరిస్థితులు చకచకా మారిపోయాయి. మసీదు సర్వేకు కోర్టు ఆదేశాలిచ్చింది. నవంబర్ 29 లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల అనంతరం కొన్ని గంటల తర్వాత అదే రోజు(నవంబర్ 19న) అధికారులు మొదటి సర్వేను జరిపారు. అయితే, ముస్లింలకు అప్పీలుకు అవకాశం లేకుండా న్యాయస్థానం ఈ ఉత్తర్వును హడావుడిగా జారీ చేసిందని జాఫర్ అలీ అన్నారు.

ఫాసిజాన్ని నిర్మూలించాలి

• వెనిజులా పిలుపు
• అంతర్జాతీయంగా ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించేందుకు కమిటీ ఏర్పాటు

కారకస్ : ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద, సామ్రాజ్యవాద వ్యతిరేక విలువలకు రక్షణగా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలను ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు వెనిజులా ప్రభుత్వం అంతర్జాతీయ ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించే కమిటీని ఏర్పాటు చేసింది. ఫాసిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని పేర్కొంది. అధ్యక్షుడు నికొలస్ మదురో చేసిన ప్రతిపాదనతో ఈ చొరవను చేపట్టారు. కమిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెనిజులా విదేశాంగ మంత్రి యాన్ గిల్ మాట్లాడుతూ, ఈ విలువల కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరినీ సమీకరించాలని, ఫాసిజాన్ని కచ్చితంగా ఓడించే లక్ష్యంతో అంతర్జాతీయ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపిచ్చారు. పశ్చిమ దేశాల్లో ఫాసిజం ముప్పు బాగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద వ్యతిరేక ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరారు. 75 దేశాలకు చెందిన దాదాపు 1000మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికులపై తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సామ్రాజ్యవాదం ఈ ఫాసిజాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని గిల్ విమర్శించారు. అదే రీతిలో భయానకతను నిర్మూలించడానికి సోషలిజం ఒక్కటే మార్గమని ఉద్బోధించారు. సామ్రాజ్యవాదం సేవలో ఈ ఫాసిజం భావజాలం తరిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయించడానికి, వారి వనరులను కొల్లగొట్టడానికి ఇది ప్రయత్నిస్తోందన్నారు. ప్రపంచం నేడు కీలకమైన మలుపులో వుందని, మానవుని మనుగడ స్వేచ్ఛగా వుందని అన్నారు. మానవులపై గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు, సుదీర్ఘ కాలం సాగించేందుకు, దేశాల సహజ వనరుల లూటీ చేసేందుకు, కేవలం కొద్దిమంది ప్రయోజనాల కోసం అందరినీ దోపిడీ చేసేందుకు ఫాసిజం దోహదపడుతోందని విమర్శించారు. మన ప్రజల కష్టాలకు, రుగ్మతలకు మూల కారణం వలసవాదమేనని స్పష్టం చేశారు. 1945లో ఫాసిజాన్ని దాదాపుగా ఓడించినా, ఆనాటి బూర్జువా వ్యవస్థలు, పెత్తందారుల్లో అది విలీనమై పోయిందని అన్నారు. తిరిగి ప్రజలపై ఆధిపత్యం చెలాయించేందుకు ఆవిర్భవిస్తోందన్నారు. ఈ సందర్భంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గురించి గిల్ ప్రస్తావించారు. నాజీవాదానికి అవశేసంగా ఉక్రెయిన్ మిగిలిందని వ్యాఖ్యానించారు. ఆ దేశానికి అమెరికా మద్దతునివ్వడం సిగ్గుచేటన్నారు. సామ్రాజ్యవాదం, విద్వేషాలు లేని మెరుగైన ప్రపంచం కోసం పోరాడాలని, ఇది సుదీర్ఘమైన పోరాటమే అయినా మానవుడు కోసం, న్యాయం, శాంతి కోసం చేసే పోరాటం కాబట్టి అందమైన పోరాటమని వ్యాఖ్యానించారు.

ట్రంప్ హెచ్చరికల వల్ల అమెరికాకూ నష్టమే !

4లక్షల ఉద్యోగాలకు కోత పడుతుందని మెక్సికో హెచ్చరిక

మెక్సికో సిటీ : తాను అధికారంలోకి వచ్చిన వెంటనే టారిఫ్‌లను భారీగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో మెక్సికో కూడా దీటుగానే స్పందించింది. అమెరికా టారిఫ్‌లు పెరిగితే మెక్సికో కూడా టారిఫ్‌లను పెంచుతుందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షబ్నమ్ చెప్పారు. బుధవారం ఒక పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాంతీయ వాణిజ్య యుద్ధం ఆరంభమైందని ఆర్థిక శాఖ మంత్రి మార్సెలో ఎబ్రార్డ్ హెచ్చరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో అమెరికన్ కార్మికులు నష్టపోతారని, అమెరికాలో దాదాపు 4లక్షల ఉద్యోగాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మెక్సికోలో అమెరికా కార్ల తయారీ ప్లాంట్ల నుండి అందిన గణాంకాలపై చేసిన అధ్యయనం వివరాలను ఈ సందర్భంగా వివరించారు. కేవలం కార్మికులే కాదని, అమెరికా వినియోగదారులు కూడా దీనివల్ల ప్రభావితమవుతారని హెచ్చరించారు. అమెరికాలో బాగా ప్రజాదరణలో వుండే ట్రక్కులు మెక్సికోలో తయారవుతాయని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లను పెంచితే ఒక్కో కొత్త వాహనానికి 3వేల డాలర్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. ఇటువంటి బెదిరింపులన్నీ ఆమోదయోగ్యం కానివని షబ్నమ్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆమె సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా-మెక్సికో సరిహద్దు పొడవునా జరిగే వలసలపై చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ భయాందోళనలను పోగొట్టేందుకు తాను ప్రయత్నించానని ఆమె తెలిపారు.

పెరూ ఎడారిలో 1.2కోట్ల సంవత్సరాల నాటి మొసలి శిలాజం

లిమా : శిలాజ మొక్కలు, జంతువులపై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు పెరూ దీవిలో 1.2కోట్ల సంవత్సరాల నాటి మొసలి శిలాజాన్ని బుధవారం కనుగొన్నారు. చేపలను తినే ఈ మొసలి దాదాపు మూడు మీటర్లు అంటే దాదాపు 10 అడుగుల పొడవుంది. పెరూ రాజధాని లిమాకు 350కిలోమీటర్ల దూరంలో గల ఒకూకేజ్ ఎడారిలో దీన్ని 2023 చివరిలో కనుగొన్నారు. ఇది పూర్తిగా ఎదగని మొసలి అని, ఎదగకుండానే ముందే చనిపోయిందని, ఇటువంటి దాన్ని మొదటిసారిగా కనుగొన్నామని మారియో గామర్రా ఒక పత్రికా సమావేశంలో చెప్పారు. ఈనాటి మొసళ్ళకు పూర్తి భిన్నమైన రూపంలో దీని కపాలం, దవడలు వున్నాయన్నారు. దీనికి దాదాపుగా దగ్గరగా వచ్చే బంధువు అంటే భారతీయ ఘరియల్ అని చెప్పుకోవచ్చునని ఆయన తెలిపారు. పెరూలోని ఈ ఏడారిలో శిలజాలు ఎక్కువగా వుంటాయి. 5 నుండి 23 మిలియన్ల సంవత్సరాల నాటి కాలానికి చెందిన నాలుగు కాళ్ల పొట్టి వేల్స్, డాల్ఫిన్లు, షార్క్‌లు , ఇతర జంతువుల శిలాజాలు గతంలో ఇక్కడ లభ్యమయ్యాయి.

న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సబార్డినేట్, జిల్లా కోర్టులు 5,000 మందికి పైగా న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయాల్సివుందన్నారు. అలాగే 25 హైకోర్టుల్లో 360 కంటే ఎక్కువ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీ పదవీ విరమణ చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో రెండు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాలు, హైకోర్టుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న కారణంగా.. అఖిల భారత న్యాయ సేవ (ఎఐజెఎస్) ఏర్పాటు ముందుకు సాగడం లేదని ఆయన తెలిపారు.

11 నెలల్లోనే 9 లక్షలపైగా కేసులు పెండింగ్ : దిగువ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 11 నెలల్లో 9 లక్షలకు పైగా పెరిగిందని తెలిపారు. 2024 జనవరి 1 నాటికి వివిధ దిగువ కోర్టుల్లో 4.44 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉండగా, ఇవి నవంబర్ 1 నాటికి 9.22 లక్షలకు పెరిగియాని తెలిపారు.

పురోభివృద్ధిలో దేశ రక్షణ రంగం

• రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఉదకమండలం : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యాక్రమం కారణంగా దేశం వేగంగా వృద్ధి చెందుతోందని, ప్రత్యేకించి రక్షణ సాంకేతికత విషయాల్లో పురోభివృద్ధి చెందుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పేర్కొన్నారు. తమిళనాడులో నీలగిరి సమీపాన కూనూర్‌లోని వెల్లింగ్టన్‌లో డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ (డిఎస్ఎస్‌సి) జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. డిఎస్ఎస్‌సిలో 28 దేశాలకు చెందిన 38 మంది అంతర్జాతీయ స్టూడెంట్ ఆఫీసర్లు కూడా వున్నారు. రక్షణ తయారీ కేంద్రంగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఆమె అన్నారు. రక్షణ ఎగుమతుల్లో అగ్రగామిగా వుంటూ విశ్వసనీయమైన రక్షణ భాగస్వామిగా మారుతోందన్నారు. హెచ్ఎఎల్, డిఆర్‌డిఓ వంటి సంస్థలు కొత్త ప్రామాణికాలను రూపొందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వందకు పైగా దేశాలకు భారత్ రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందన్నారు. త్రివిధ బలగాల్లో మరింత ఎక్కువ మంది మహిళా అధికారులు ప్రవేశించాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు వెల్లింగ్టన్‌లోని యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్చాలుంచి ఆమె నివాళులు అర్పించారు.

అణు జలాంతర్గామి నుండి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

భారత నావికాదళంలోకి కొత్తగా తీసుకున్న అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుండి 3500 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాన్ని ఛేదించగల కె-4 బాలిస్టిక్ క్షిపణిని గురువారం నేవీ ప్రయోగించింది. ఈ పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తున్నట్ల రక్షణ వర్గాలు తెలిపాయి. ఆగస్టులో విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గామిని నేవీలోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో క్షిపణి ప్రయోగాన్ని చేపట్టడానికి ముందుగా నీటి అడుగున వేదికలపై నుండి క్షిపణిని ప్రయోగించే ట్రయల్స్‌ను కూడా డిఆర్‌డిఓ విస్తృతంగా చేపట్టింది.

బిజినెస్

తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు వ్యాపారం లక్ష్యం

•వైద్య బీమాలో స్టార్ హెల్త్‌కు 33 శాతం వాటా •ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ వెల్లడి

నవ తెలంగాణ - హైదరాబాద్



వైద్య బీమా రంగంలో స్టార్ హెల్త్ 33 శాతం మార్కెట్ వాటాతో లీడర్‌గా ఉందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆ సంస్థ సీనియర్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ కెబిబి శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. గడిచిన ఐదేండ్లలో తెలుగు రాష్ట్రాల్లో రూ. 3,330 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరిం చామన్నారు. తెలంగాణ, ఏపీలో 100 శాఖలతో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇక్కడ వచ్చే నాలుగేళ్లలో రెట్టింపు వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. దేశంలో ప్రతీ సెకన్‌కు 10 క్లెయిమ్‌లను పరిష్కరిస్తున్నా మన్నారు. సంస్థ ఏర్పడినప్పటి నుంచి కోటి పైగా క్లెయింలను సెటిల్ చేశామన్నారు. ఇందులో 74 శాతం క్యాష్‌లెస్ అన్నారు. ఆరు లక్షల ఏజెంట్లతో గతేడాది రూ.15,254 కోట్ల స్థూల ప్రీమియం వసూలు చేశామని.. ఈ ఏడాది రూ.18వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. "వ్యా పార కార్యకలాపాల రీత్యా తెలుగు రాష్ట్రాలు స్టార్ హెల్త్‌కు చాలా కీలకమైనవి. బీమా విస్తృతిని పెంచడానికి ఎపిని దత్తత తీసుకున్నాము. వైవిధ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన, సరళమైన బీమా సొల్యూషన్స్‌ను అందించడం లో స్టార్ హెల్త్ నిబద్ధతను కలిగి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో 1848 హాస్పిటల్స్ నెట్‌వర్క్ ను కలిగి ఉన్నాము." అని శ్రీనివాస్ తెలిపారు.

వైద్య బీమాలోకి ఎల్ఐసీ..!

ముంబయి : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. ఇందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపు తోంది. ప్రస్తుతం మణిపాల్ సిగ్నా హెల్త్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ సం యుక్త భాగస్వామ్యంలో నడుస్తోంది. ఇందులో మణిపాల్ గ్రూపునకు 51 శాతం, సిగ్నాకు 49 శాతం చొప్పున వాటా ఉంది. ఎల్ఐసీ వాటా కొనుగోలు చేయాల్సి వస్తే.. ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోను న్నాయి. ఇందులో రూ.2,000 కోట్ల వరకు ఎల్ఐసీ పెట్టుబడి పెట్టనుందని అంచనా. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సమాచారం.

ట్రేడింగ్ తేలిక కోసం షేర్.మార్కెట్ 'షీట్స్'

ముంబయి : ట్రేడింగ్ అనుభవాన్ని మరింత తేలిక చేసే రీతిలో డిస్కౌంట్ బ్రోకింగ్ కోసం షీట్స్‌ను ప్రవేశపెట్టినట్లు షేర్.మార్కెట్ తెలిపింది. ట్రేడింగ్ అనుభవాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, అవగాహనతో కూడిన పెట్టుబడి నిర్ణయాలు తీసుకునేందుకు షీట్స్ యూజర్లకు వీలు కల్పిస్తుందని ఫోన్‌పేకు చెందిన ఈ సంస్థ పేర్కొంది. బ్రోకింగ్ రంగంలోనే మొదటిసారిగా షీట్స్‌ను ఆవిష్కరిస్తున్నామని తెలిపింది. రాబోయే రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఫీచర్లను ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించింది.

ఒప్పో కె12ఎక్స్‌లో 5లక్షల యూనిట్ల విక్రయం

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో తన కె12ఎక్స్ 5జి మోడల్‌లో 5 లక్షల యూనిట్లను విక్రయించినట్లు వెల్లడించింది. రూ.15లోపు విలువ కలిగిన ఈ ఫోన్లను గడిచిన సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ స్థాయి అమ్మకాలు జరిపినట్టు పేర్కొంది. ఇందులో 32 ఎంపి ఎఐ డ్యూయల్ కెమెరాను ఉపయోగించింది. 6జిబి ర్యామ్, 128జిబి ధరను రూ.12,999గా, 8జిబి ర్యామ్, 256జిబి ధరను రూ.15,999గా నిర్ణయించింది.



హైటెక్స్‌లో ఘనంగా పౌల్ట్రీ ప్రదర్శన

నవ తెలంగాణ - హైదరాబాద్

దక్షిణాసియాలోనే అతిపెద్ద అంతర్జాతీయ పౌల్ట్రీ ప్రదర్శన హైదరాబాద్‌లో జరుగుతోంది. హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన 16వ ఎడిషన్ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో నవంబర్ 29 వరకు కొనసాగనుందని ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపిఇఎంఎ), పౌల్ట్రీ ఇండియా వెల్లడించాయి. దీనికి అనుబంధంగా మంగళవారం నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

"అన్‌లాకింగ్ పౌల్ట్రీ పొటెన్షియల్" అనే అంశంపై నెట్‌వర్కింగ్, విజ్ఞానాన్ని పంచుకునేందుకు, అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమ ఒక వేదిక కానుంది.

50కి పైగా దేశాల నుంచి సుమారు 400 మంది ప్రదర్శకులు ఇందులో పాల్గొన్నారు. కోళ్ళ పరిశ్రమ రైతులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ఇంటిగ్రేటర్లు, ప్రపంచ పౌల్ట్రీ నిపుణులు సహా దాదాపు 40,000 మంది సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. కోళ్ళ పరిశ్రమ నిర్వహణ, ఆరోగ్యం, పోషణ, ఉత్పత్తి సాంకేతికతలలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ ఉత్పత్తులను ప్రదర్శించాయని ఐపిఇఎంఎ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ తెలిపారు.